
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 25, అక్టోబర్ 2025 | 16 పేజీలు





2వ పేజీలో..

## ఉద్యోగమేళాకు భారీ స్పందన

### 30 వేలు దాటిన దరఖాస్తులు

రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా నిర్వహణ

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

# పెంచిన ధరావతు.. తగ్గిన దరఖాస్తులు

### సూర్యాపేట జిల్లాలో 2,771, నల్లగొండ జిల్లాలో 4,905 దరఖాస్తులు

ముగిసిన టెండర్ల ప్రక్రియ

ఈనెల 27న లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల టెండర్లకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసింది. ఈసారి దరఖాస్తులు చేసుకునేందుకు ధరావత్ రుసుము పెంచడంతో దరఖాస్తులు తగ్గాయి. గతంతో పోలిస్తే ఈసారి ఎక్కువమంది టెండర్లలో పాల్గొనేందుకు దరఖాస్తులు చేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. సూర్యాపేట జిల్లాలోని 93 దుకాణాలకు 2,771 దరఖాస్తులు చేసుకున్నారు. నల్లగొండ జిల్లాలో 154 వైన్స్ దుకాణాలకు 4,905 దరఖాస్తులు చేసుకున్నారు. 2025 27 సంవత్సరానికి గాను దరఖాస్తులు చేసుకోగా ఈనెల 27న లాటరీ పద్ధతిలో దుకాణాలను



2 లో..

## వర్షాల నేపథ్యంలో రైతులు.. అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ టౌన్ అక్టోబర్ 24 ప్రభాతవార్త:

రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ధాన్యం సేకరణపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి సరైన నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం కొనుగోలులో పూర్తిగా నిబంధనలను పాటించాలని, సరైన తేమ శాతం నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. వర్షాలు, కొనుగోలు కేంద్రాలలో స్థలా భావాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని రెగ్యులేట్ చేయాలన్నారు. ధాన్యం

2వ పేజీలో..

## పిన్ని కూతుర్ని గర్భవతి చేసిన అన్న

### 21 ఏళ్లు కఠిన కారాగార శిక్ష..!

నల్గొండ టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త

తల్లిదండ్రులు చనిపోయారని తలదాచుకోవడానికి పెద్దమ్మ ఇంటికి వచ్చిన బాలికను ఆమె కొడుకు వావివర్సలు మరిచి అనేకసార్లు లైంగిక దాడికి పాల్పడి గర్భవతి చేశాడు. ఈ సంఘటన జూన్ 9 2021న చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కట్టంగూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు చనిపోవడంతో తలగాచుకోవడానికి నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడలో ఉంటున్న తన పెద్దమ్మ ఇంటికి వచ్చింది ఆమె పెద్దమ్మ మున్సిపాలిటీ సి ఫర్ కావడంతో తెల్లవారుజామున నాలుగు గంటలకే విధులకు వెళ్లిపోయేది ఒంటరిగా ఉన్న బాలికను సోదరుని వలస అయ్యే వ్యక్తి ఆ బాలికపై అనేక మార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆ బాలిక అక్కనుండి నార్కట్పల్లి మండలంలోని కాజ కుంటలో ఉండే తన మేనత్త ఇంటికి వెళ్ళింది అక్కడ మేనత్త బాలిక లక్షణాలు చూసి



అనుమానంతో ప్రశ్నించగా నల్లగొండలో తన పెద్దమ్మ ఇంటిలో ఉండే వ్యక్తి తనపై అనేకసార్లు లైంగిక గారికి పాల్పడ్డాడని తెలిపింది. మేనత్త వెంటనే నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే కోర్టులో వాయిదాలు పడుతూ పడుతూ శుక్రవారం జడ్జి సంచలమైన తీర్పునిచ్చింది. బాలిక గర్భానికి కారణమైన వ్యక్తికి 21 ఏళ్ల కఠిన కారాగార శిక్ష 25వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో సంవత్సరం జై శిక్షను ఖరారు చేసింది. అలాగే ప్రభుత్వం నుండి 10 లక్షల రూపాయలు బాలికకు చెల్లించాలని తీర్పులో ఆదేశించారు. కాగా సరైన సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టి నిందితునికి శిక్ష పడేలా చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ దర్యాప్తు అధికారుల్ని సురేష్ అప్పటి వంటలు సీఐ బాలగోపాల్ రాష్ట్ర డిఎస్పి శివరాం రెడ్డి రాజశేఖర్ రెడ్డి మరోసారి కల్పన అనుసంధాన అధికారులు నరేందర్ మల్లికార్జున ను ఎస్పీ శరత్చంద్ర పవర్ అభినందించారు.

## పెంచిన ధరావతు.. తగ్గిన దరఖాస్తులు

(మొదటి పేజీ తరువాయి..)

కేటాయించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 93 వైన్సులకు దరఖాస్తులకు సంబంధించి రూ.83.13 కోట్లు వచ్చాయి. గతంతో పోలిస్తే ఈసారి తక్కువే అని అధికారులు అంటున్నారు. 2771 దరఖాస్తులకు డిపాజిట్ కింద ఎక్సైజ్ శాఖకు పైన పేర్కొన్న ఆదాయం వచ్చింది. ప్రతి షాప్ కు సగటున 30 నుండి 40 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా సూర్యాపేట జిల్లాలో చిలుకూరు మండలం బేతవోలు వైన్ షాపులకు 59 దరఖాస్తులు వచ్చాయి. అతి తక్కువగా తిరుమలగిరిలో వైన్స్ దుకాణాలకు 18 దరఖాస్తులు వచ్చాయి. అత్యధిక దరఖాస్తులు సూర్యాపేట సర్కిల్ పరిధిలో వచ్చాయి. అతి తక్కువ దరఖాస్తులు తుంగతుర్తి సర్కిల్ పరిధిలో వచ్చాయి. సూర్యాపేటలో సర్కిల్లో 889 దరఖాస్తులు, తుంగతుర్తి సర్కిల్ పరిధిలో 401, కోదాడ సర్కిల్ పరిధి లో 675, హుజుర్నగర్ సర్కిల్ పరిధిలో 806 దరఖాస్తులు వచ్చాయి. వాస్తవంగా ఈనెల 18 దరఖాస్తుల స్వీకరణకు తుది గడువుగా ముందు ప్రకటించారు. దరఖాస్తులు తక్కువగా రావడంతో దరఖాస్తుల గడువును ఈనెల 23 కు పెంచారు. గురువారం రాత్రి ఎంతమంది దరఖాస్తులు చేసుకున్నారు అధికారులు లెక్కలు తేల్చారు. నల్లగొండ జిల్లాలో 154 వైన్స్ దుకాణాలకు 4,905 దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ సర్కిల్లో ఒకటి నుంచి 38 షాపులకు 1,417 దరఖాస్తులు, మిర్యాలగూడ సర్కిల్ పరిధిలో 39 నుంచి 64 నంబర్ గల దుకాణాలకు 988 దరఖాస్తులు వచ్చాయి. దేవరకొండ సర్కిల్ పరిధిలో 65 నుండి 86 నెంబర్ గల దుకాణాలకు 621 దరఖాస్తులు, నకిరేకల్ సర్కిల్ పరిధిలో 87 నుంచి 104 నంబర్ గల దుకాణాలకు 512 దరఖాస్తులు, చండూరు సర్కిల్ పరిధిలో 105 నుండి 118 నంబర్ గల దుకాణాలకు 398 దరఖాస్తులు హాలియా సర్కిల్ పరిధిలో 119 నుంచి 138 నంబరు గల దుకాణాలకు 509 దరఖాస్తులు వచ్చాయి. నాంపల్లి సర్కిల్ పరిధి లో 139 నుంచి 154 నంబర్ గల దుకాణాలకు 460 దరఖాస్తులు వచ్చాయి. గతంలో డిపాజిట్ రుసుము 2 లక్షల రూపాయలు ఉండగా ఈ సంవత్సరం మూడు లక్షలకు పెంచారు. ఒక్కొక్క దరఖాస్తు కు లక్ష రూపాయలు పెంచడంతో దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య తగ్గింది. దీంతో ఎక్సైజ్ శాఖకు, ప్రభుత్వానికి ఆదాయం కూడా తగ్గింది.ప్రస్తుతము నిర్వహిస్తున్న వైన్స్ దుకాణాల కాల పరిమితి నవంబర్ 30తో ముగుస్తుంది. డిసెంబర్ ఒకటి నుంచి రెండు సంవత్సరాల కాల పరిమితికి కొత్త వైన్స్ దుకాణాలు ప్రారంభమవుతాయి. ఈనెల 27న లాటరీ పద్ధతిలో కొత్త దుకాణాలను పారదర్శకంగా కేటాయించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తున్నందున దరఖాస్తులు చేసుకున్న వారు అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఈనెల 27 దుకాణాల కేటాయింపు తేలనుంది.

## ఉద్యోగమేళాకు భారీ స్పందన

హుజూర్‌నగర్‌టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో నిరుద్యోగ యువ త కు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువత నుంచి పెద్ద ఎత్తున విశేష స్పందన వస్తుందని అందుకే జాబ్ మేళాను 25,26 తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. జాబ్ మేళా నిర్వహిస్తున్న హుజూర్నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫిని టీ పాఠశాల లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నాటికి సుమారుగా 36 వేల మంది జాబ్ మేళాలో పాల్గొనేందుకు దరఖాస్తులు చేసుకున్నార ని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తయిన సందర్భంగా ఇప్పటివరకు ప్రభుత్వం 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నా రు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఈ జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉన్న 250 కి పైగా పెద్ద పెద్ద కంపెనీలు తమ కృషితో జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు కల్పించడానికి ముందుకు వస్తున్నాయన్నారు. జాబ్ మేళా కు వచ్చే నిరుద్యోగ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొ న్నారు. 275 కి పైగా కంపెనీల ప్రతినిధులు వివిధ విభాగాల్లో ఉద్యోగాల ఎంపిక నిర్వహిస్తారని ఈ చక్కటి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళా కు వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు భోజనం వసతి ఏర్పాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, అందరూ కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కే నరసింహ,డి ఈ ఇ ఇ టీ అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ, ఆర్డిఓ వీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచన చేయాలన్నారు. ప్రత్యేకించి ఈ రెండు, మూడు రోజులు రైతులు వరి కోతలు లేకుండా అవగాహన కల్పించాలని, కోసిన తర్వాత ధాన్యం సులభంగా తడిసిపోయేందుకు అవకాశం ఉందని, అలా కాకుండ పంట మీద ఉన్నప్పుడు ఎలాంటి నష్టం కలగదని, ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. ఈ అంశంపై డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు సమావేశం ఏర్పాటు చేసి హార్వెస్టర్లు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం వర్షం వస్తే తడవకుండా టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని, అలాగే వర్షం లేనప్పుడు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం, తూర్పార పెట్టడం వంటి వాటిని చేసేందుకు టార్పాలిన్ల తోపాటు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో లారీలు సైతం సిద్ధంగా ఉండాలని, కొన్న ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం వివరాలన్నింటినీ రికార్డులు నిర్వహించాలని చెప్పారు. ఆయా కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ట్యాగింగ్ చేయడాన్ని పూర్తిచేయాలని, హడావుడిగా ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించే క్రమంలో చెత్త, చెదారం వంటివి సంచులలో నింపవద్దని, అలా చేస్తే సెంటర్ నిర్వాహకులతో పాటు, సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలో నాణ్యత లేని ధాన్యం మిల్లులకు వెళ్ళకూడదన్నారు. తహసిల్దారులు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, ఇందుకుగాను ఓబిఎంఎస్ విధానాన్ని వేగవంతం చేయాలని చెప్పారు. రైస్ మిల్లర్లు ఇంకా ఎవరైనా బ్యాంక్ గ్యారంటీ సమర్పించనట్లయితే తక్షణమే సమర్పించే విధంగా మిల్లర్లతో మాట్లాడి పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కు సూచించారు. ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని, అక్కడ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం సేకరణ పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులకు పలు సూచనలు చేశారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులున్నారు

## ప్రజలకు సకాలంలో, సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలి

### నవంబర్ 1 నుండి 7 వరకు కేంద్ర బృందం పర్యటన..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, ముందస్తు ఏర్పాట్లను మరియు ఆరోగ్య కేంద్రాల స్థితి గతులను స్వయం గా పరిశీ లించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్ర వారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శిం చారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన మరియు ఆయు ష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్య క్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు, శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్‌పేషెంట్ విభాగం, శానిటేషన్ విభా గం, పేషెంట్ వేటింగ్ హాల్స్ సవివరంగా పరిశీలించారు. ఆరోగ్య కేం ద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ… జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి, అని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రతి ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. పేద , మధ్యతరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాల్లో శుభ్రత, పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, బయో వ్యర్థాల నిర్వహణలో నిరక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఆరోగ్య సేవల నాణ్యతను పెంపొందించడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి వైద్యుడు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోగులకు అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు కొనసాగించాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయ వంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు మరియు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి, వైద్యులు, పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

### అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా అండ్అర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లా అండ్అర్డర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి.. విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధనంగా సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పో తున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరిని తరలివచ్చి150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో జోరుగా ప్రచారం

బిజెపికి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు...

ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాజీ రాజ్యసభా సభ్యులు , జాతీయ కార్యవర్గ సభ్యులు ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జి గరికపాటి మోహన్ రావు, బిజెపి అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి గడప గడప కు ప్రచారం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పథకాలను ఎర్రగడ్డ ప్రజలకు వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచారంలో భాగంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ గెలుస్తుందని అన్నారు.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ కు తట్టెడు మట్టి పోసి అభివృద్ధి చేసే పని కూడా చేయలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఏమని చెప్పి ప్రచారం చేయాలో అయోమయం పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని అన్నారు.ఎక్కడ చూసినా కాంగ్రెస్ అభ్యర్థి యొక్క అరాచకాలు మాత్రమే ప్రజలకు కనిపిస్తున్నాయని అన్నారు.జూబ్లీహిల్స్ అంటే అద్దాల మేడలు కాదు అందుకు భిన్నంగా అంద వికారంగా ఉందని అన్నారు ఎక్కడ చూసినా డ్రైనేజీ వ్యవస్థ లోపాలతో సిమెంట్ రోడ్లో విచ్ఛిన్నంతో త్రాగునీటి సమస్యలతో మురికి గుంటలతో అంద వికారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉందని అన్నారు . జూబ్లీహిల్స్ యొక్క అభివృద్ధికి తోడ్పడాలని నియోజకవర్గ ప్రజలలు ఓటు వేసి బిజెపి అభ్యర్థి అయిన లంకాల దీపక్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఎర్రగడ్డ డివిజన్లో కనీస డ్రైనేజీ వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కమిషనర్లతో నియోజకవర్గం పట్టించు కోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దయచేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలారా గతంలో టిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు.ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి మా యొక్క అభివృద్ధి ఏంటిదో జూబ్లీహిల్స్ నియోజక వర్గ ప్రజలకు తెలంగాణ ప్రభుత్వానికి మేముఅభివృద్ధి చేసి చూపెడతాం అని అన్నారు.రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం లేకపోయినా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రానికి ఏ రోజు కూడా లోటుగా లేదని అన్నారు.గడచిన పది సంవత్సరాలలో 10 లక్షల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన ఘనత కేంద్రంలో నరేంద్ర మోడీ అని అన్నారు.ఒక్కసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అవకాశం ఇవ్వండని భారతీయ జనతా పార్టీ యొక్క అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నాయకులు బిజెపి రాష్ట్ర నాయకులు పదాధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట : మంత్రి సీతక్క.

రహదారుల అభివృద్ధికి రూ.74.43 కోట్ల నిధుల మంజూరు.

కొత్త రహదారులతో పల్లెల ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందనను మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా సహ పలు జిల్లాల్లో గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఈ దఫా మొత్తం రూ.74.43 కోట్ల నిధులతో 32 కొత్త రహదారుల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ రహదారులు పల్లె ప్రజల జీవితాల్లో కీలకమైన పాత్ర పోషిస్తాయని, కొత్త రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని పేర్కొన్నారు. పల్లెల మధ్య అనుసంధానం పెరిగి, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించగలరని, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీలు వంటి వర్గాలకు ప్రయాణ సౌలభ్యం కలుగుతుందని ఆమె తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అభివృద్ధి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి పల్లె అభివృద్ధి చెందేలా, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రహదారులు, తాగునీరు, విద్యుత్, గృహ నిర్మాణం, సంక్షేమ పథకాలు.. ప్రతి రంగంలో ప్రభుత్వం ప్రజల అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ములుగు జిల్లాలోని గిరిజన ఆదివాసి ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, అక్కడి పల్లెలు కూడా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. కొత్త రహదారుల నిర్మాణం ద్వారా పల్లెల మధ్య రవాణా సౌకర్యం మాత్రమే కాకుండా పర్యాటక అవకాశాలు కూడా పెరుగుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రూ.74.43 కోట్ల నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కొత్త దశకు చేరుతుంది. రహదారులు మాత్రమే కాదు, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలే మారిపోతాయి. మరింత అభివృద్ధి పల్లెల తలుపు తడుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# జిల్లా కేంద్రంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భారీ క్యాండిల్ ర్యాలీ చేపట్టిన పోలీసులు.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** పోలీస్ అమరవీరుల స్మారక వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశాలతో జిల్లా కేంద్రం అయిన ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ములుగు ప్రజలు, యువత సమన్వయంతో శుక్రవారం సాయంత్రం 6:30 నిమిషాలకు ములుగు ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించ బడింది. ఈ ర్యాలీ ములుగు పట్టణం లోని పాత పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించి ప్రభుత్వ ఆస్పత్రి, చౌరస్తా వరకు వెళ్ళి తిరిగి పాత పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి డీఎస్పీ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత తెలంగాణలో ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని అన్నారు.ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో సాగి పాత పోలీస్ స్టేషన్ వద్ద ముగిసింది.జిల్లా ఎస్పీ ఆదేశాలతోతాడ్వాయి మండకేంద్రంలో కూడా ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ర్యాలీ నిర్వహణ చేపట్టారు. ఈ ర్యాలీలో స్థానిక యువత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు సిఐ సురేష్, ఆర్ఐ లు స్వామి, సంతోష్ తిరుపతి, ములుగు ఎస్సైఓ వెంకటేశ్వరరావు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





# చిట్టాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మెట్పల్లి సంఘం (కాల్వగడ్డ) హాస్పిటల్ డా " రామచందర్ రెడ్డి గారిచే ఉచిత హెల్త్ క్యాంప్ అలానే మందులు కూడా పంపిణీ చేయటం జరి గింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ కి తోడుగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించిన కొత్తపల్లి రంజిత్ గారికి మరియు డా రామచందర్ గారికి యూత్ సభ్యులు సన్మానం చెయ్యటం జరిగింది.

# యువతలోని కళా నైపుణ్యాల ప్రదర్శనకు ఆహ్వానం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా స్థాయిలో 202526 సం,, నకు యువజన పోటీల నిర్వహ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం, జిల్లా కలెక్టర్,ఛైర్మన్, జిల్లా క్రీడల అధికారి, ములుగు జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్రామీణ మారుమూల ప్రాంతాలలోని 15 సంవత్సరముల వయస్సు నుండి 29 సంవత్సరముల మధ్య వయస్సు కలిగిన యువతలోని కళా నైపుణ్యాలను, సాహిత్య పాటలను వెలికి తీసి ప్రోత్సహించుటకురెండు అంశాలలో యువతకు పోటీలు నిర్వహించడం జరుగుతుంది.జిల్లా స్థాయిలో యువతి యువకులకు పోటీలను నిర్వహించి, ఈ పోటీలలో ప్రథమ విజేతలుగా నిలచిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలచిన వారిని జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుంది.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడు అంశాలుపోటీ అంశాలు:1. ఇన్నోవేషన్ (సైన్స్ మేళా ప్రదర్శన)" అనే థీమ్‌తో నేపథ్య పోటీలు.2. సంస్కృతి భాగం:1) జానపద నృత్యం(సమూహం).2) జానపద గీతం (సమూహం) (గరిష్టంగా 10 మంది సభ్యులు బాలురు, బాలికలు, ముందే రికార్డ్ చేయబడిన సంగీతం (టేప్,క్యాసెట్ మొదలైనవి) అనుమతించబడవు .3. జీవన నైపుణ్యాల భాగం:1.కవిత్వ రచన.2.కథా రచన.3. పెయింటింగ్.ములుగు జిల్లా పరిధిలో, ఆసక్తి గల కళాకారులు యువతి, యువకులు హిందీ లేదా ఇంగ్లీష్ లలో పై పోటీలలో పాల్గొనవలసినదిగా సింగ్, జిల్లా యువజన క్రీడల అధికారి యం.సర్దార్ సింగ్ కోరారు.జిల్లా స్థాయి యువజన పోటీలను అక్టోబర్ 28 న ఉదయం 9.00 గంటలకు గిరిజనభవనం,ములుగు నందు నిర్వహించుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 2 పాస్ ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రము, పదవ తరగతి మెమో, ఆధార కార్డ్ జిరాక్స్ లను తీసుకొని రావాలని,ఇతర వివరములకు జిల్లా యువజన కార్యాలయము ములుగు జిల్లా సెల్: 7330326241 ను సంప్రదించగలరని జిల్లా యువజన క్రీడల అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పసర చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ

సి.ఐ. పత్తిపాక దయాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార** ములుగు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, శుక్రవారం సాయంత్రం పసర చౌరస్తాలో సి.ఐ. పత్తిపాక దయాకర్ ఆధ్వర్యంలో, పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, పసర సి. ఐ. అన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పసర పోలీస్ స్టేషన్ వీధి నుంచి, 163 వ జాతీయ రహదారి తాడువాయి రోడ్డు మీదుగా , పసర చౌరస్తా కూడలిలో ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని, అమరవీరులకు జోహార్లు, అంటూ వారి త్యాగాలను గుర్తుచేసుకొని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఐ. నాగరాజు, ఎస్. ఐ.ఎర్రయ్య, ఎస్. ఐ.ఆంజనేయులు, ఏ.ఎస్.ఐ. కాంతారావు, పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## పల్లె పాలన డీలా పట్టుకొమ్మలు విరిచేశారు

( పరకాల ప్రభాత వార్త )

పల్లె సీమలే పట్టుకొమ్మలు అన్నది నాటి మాట. ప్రస్తుతం అది డీలా పడిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే ఆశావాహులకు నిరాశ ఎదురయింది. బిసి రిజర్వేషన్ ల రూపంలో స్థానిక ఎన్నికలకు కోర్టు ఉత్తర్వులు శాపంగా మారాయి. త్వరలో ఎన్నికలు పూర్తి అయి గాడిన పడుతుందని అనుకున్న గ్రామ పాలనకు ఆటంకం ఏర్పడింది. పాలన వ్యవస్థ లేక గ్రామాలు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రతిపక్షాలు విమర్శల వర్షం కురిపిస్తున్న రాష్ట్ర పాలకులకు చినుకు మీద పడ్డట్టు కూడా అనిపించడం లేదని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అసలే సీజన్ వ్యాధులు పల్లె ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నిధుల లేమితో పల్లెల్లో పారిశుద్ధం వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రత్యేక అధికారులు పల్లె



ప్రాంతాలపై దృష్టి సారించకపోవడంతో అనేక సమస్యలు పేరుకు పోయాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలు సవ్యంగా జరిగితే సమస్యలన్నీ సమసి పోతాయని ఆకాంక్షి ంచిన పల్లె జనానికి కోర్టు ఆదేశం శరాఘాతంగా పరిణమించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా పల్లె పాలన గాడిన పడేలా చూడాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ అశోక హోటల్ ఎదురుగా పాత మున్సిపాలిటీ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, టిబెటియన్ ఉలెన్ స్వెటర్ మార్కెట్ వరంగల్ నగరంలో ప్రతి సంవత్సరం శీతాకాలంలో ప్రజలకు మంచి నాణ్యత గల ఉలెన్ దుస్తులను అందిస్తూ ఒక ప్రత్యేక ఆకర్షణగా మారిందని తెలిపారు. టిబెటియన్ వ్యాపారులు దశాబ్దాలుగా వరంగల్ ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తున్నారని, వారి ఉత్పత్తులు నాణ్యత, నమ్మకం కలగలిపినవిగా ఉన్నాయని అన్నారు. అలాగే స్థానిక ప్రజలు చిన్న



వ్యాపారులను, హస్తకళాకారులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఇ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ నాయకులు బిల్ల రమణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)

గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షి ంచాలిబీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.హైదరాబాదు నగరంలో అక్రమంగా గోమాతలను తరలిస్తున్న వాహనాన్ని ఆపే ప్రయత్నం చేసిన ప్రశాంత్ సింగ్ అనే గోరక్షకుడుని ఆవుల అక్రమ రవాణా మాఫియా తుపాకీతో కాల్చి నేరుగా చంపే ప్రయత్నం చేయగా బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ పై దాడి చేసిన వారిని చట్టప్రకారంశిక్షి ంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. సోన్ సింగ్ పై దాడి వెనుక ఉన్న వారిని తక్షణమే పోలీసు యంత్రాంగం గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ లాంటి గో రక్షకులపై అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. హిందువుల వ ం నో బ. ా ఎా ల క ం ముడిపడినటువంటి గోవులను రక్షి ంచాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. గో సంరక్షణ చట్టాలను కఠినతరం



చేయాలని, వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వరుసగా హిందువులపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి కచ్చితంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.నిందితులను కఠినంగా శిక్షి ంచాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)



ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు అన్నారు.రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో గ్రామ స్థాయి కమిటీ ఏర్పాటు చేసి అన్ని శాఖల సమన్వయంతో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలని ఆదేశించారు.మండల స్థాయిలో యంపీడీఓ చైర్మన్ గా ఏపీయం కన్వీనర్ గా యంపీఓ మెడికల్ ఆఫీసర్ యంఈఓ ఐసీడీఎస్ సూపర్వైజర్ మండల సమాఖ్య అధ్యక్షులు సభ్యులుగా గ్రామ స్థాయి కమిటీలు చేపట్టిన కార్యక్రమాలు పర్యవేక్షి ంచాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు చెందిన పిల్లల్లో చాలా వరకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల సరిగా లేక వ్యాధుల బారిన పడడం, ఎదుగుదల సమస్యలతో బాధపడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీయం మహేందర్ యంపీఓ గజ్జెల విమల, యంయల్ హెచ్ పి డాక్టర్ వంశీరెడ్డి , యంఈఓ యస్ రమాదేవి ,ఐసీడీఎస్ సూపర్వైజర్ రాణి , మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మన్ సుమలత , విఓఎలు

## పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం 26 10 2025న ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం మరియు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించబడుతుందని పిరమిడ్ సొసైటీ వారు ఒక పట్టణంలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన జ్ఞానదాతగా శ్రీవల్లి హయత్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ నిర్వాణ బీజాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ధర్మవరం నుంచి విచ్చేస్తున్నారని తెలియజేశారు. ధ్యానం ప్రతి మనిషికి ఆత్మశాంతి, ఆరోగ్యం, ఆనందం ప్రసాదిస్తుంది. ఈ శిబిరం ద్వారా మనం మనస్సు ను శాంత పరచుకోవడం, ఆత్మజ్ఞానం పొందడం వంటి అమూల్యమైన విషయాలు తెలుసుకోగలుగుతాము అని పిరమిడ్ సొసైటీ వారు తెలియజేశారు. అందుకే వరంగల్, హనుమకొండ ప్రజలందరిని ఆహ్వానిస్తున్నాము అని అన్నారు, అందరూ పాల్గొని ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిరమిడ్ సొసైటీ వారు తెలియజేశారు. స్థలం వాయుపుత్ర పిరమిడ్ సెంటర్ ములుగు రోడ్డు వరంగల్ అని తెలియజేశారు. సంప్రదించవలసిన వారు రవీంద్రరావు ఫోన్ నెంబర్ 9849119653, రామ్మూర్తి 9959881567 లను సంప్రదించవచ్చని మియపురం లత, భూక్య పద్మ, గందె కృష్ణ హనుమకొండ పిరమిడ్ సొసైటీ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## దళిత యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుని గా రత్నం శైలేందర్

పరకాల అక్టోబర్ 24 (ప్రభాత వార్త)

ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రత్నం శైలేందర్ నియమించినట్లు అఖిల భారత దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిన్న రాము ఒక ప్రకటనలో తెలిపారు. పరకాల పట్టణానికి చెందిన రత్నం శైలేందర్ గత 30 సంవత్సరాల నుండి వివిధ దళిత సంఘాలలో పనిచేస్తూ దళితులను సామాజికంగా చైతన్యం కోసం పాల్పడ్డారన్నారు. రత్నం శైలేందర్ గత కొంతకాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీకి జిల్లా అధ్యక్షుని గా కొనసాగుతున్నారని




పేర్కొన్నారు.ఆయన చేస్తున్న పలు కార్యక్రమాలను దళితులకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు జాతీయా అ ధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా రత్నం శైలేందర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి ఏడు దశాబ్దాల దాటుతున్న ఇప్పటికి పేదవాడు మరింత పేదవాడు గానే ఉంటున్నారన్నారు. ధనికులు మాత్రం పైపైకి ఎదుగుతున్నారని అన్నారు.అంతరాలను చేదించడానికి స్వతంత్ర భారతంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల మత వర్గా లింగ వేదం లేకుండా ప్రతి భారత పౌరుడు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాలు ఎస్సీ, ఎస్టీ,బీసీ,ఓసి ఆయా కేటగిరీల వారిగా రిజర్వేషన్లు ఏర్పాటు చేసి అందరికీ సమన్యాయం చేయాలని రత్నం శైలేందర్ అన్నారు. నా సేవలను గుర్తించి నాకు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్న రాముకి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:25 10 2025 శనివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల



వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనుమకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

అక్టోబర్ 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఎంపీసీ, బైపీసీ విద్యార్థినులకు అందిస్తున్న నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్ కోచింగ్ గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. అదేవిధంగా కిచెన్ షెడ్ ను పరిశీలించి విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా డిటిడిఓ ప్రేమ కళ, ఆర్సిఓ డీఎస్ వెంకన్న, ప్రిన్సిపల్ పద్మిని, అధ్యాపకులు పాల్గొన్నారు.



# కరీంనగర్ డైయిరి,ఎస్‌బిఐ శిక్షణ సంస్థ ను సందర్శించిన విద్యార్థులు






.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

బి.జె.ఆర్. వ్యవసాయ కళాశాల,సిరిసిల్ల మూడవ సంవత్సరం బి.ఎస్.సి (వ్యవసాయం) విద్యార్థులు కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కరీంనగర్ డెయిరీ ఎస్‌బిఐ గ్రామీణ స్వరాజ్య శిక్షణ సంస్థ ను సందర్శించారు.ఈ పర్యటనలో విద్యార్థులు పాలు సేకరణ,శీతలీకరణ, ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్‌బిఐ ఆర్‌సేటి లో గ్రామీణ యువతకు అందించే శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పొందారు.అనంతరం ఈ పర్యటన ద్వారా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై అవగాహన పెంపొందించుకున్నట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి,మార్గదర్శకత బోధన సిబ్బంది లావణ్య, ఫాతిమా,రాజా తదితరులు పాల్గొన్నారు..

# బీర్ పూర్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్

.పాల్గొన్న సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు.

.బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కేంద్రం లో ని పోలీస్ స్టేషన్



లో పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్బగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సూర్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి పోలీస్ వ్యవస్థ ప్రజలకు కల్పించే రక్షణ గురించి వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఏఫాయ్యర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎస్.ఐ రాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారుఈ కార్యక్రమములో,పోలీస్ సిబ్బంది, శంకరయ్య,సత్యనారాయణ, మల్లేష్, సూర్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్, కేసు నమోదు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని దాచారం గ్రామంలో అనుమతి లేని రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ లను పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ అశోక్ శుక్రవారం తెలిపారు.ఆరెపల్లి గ్రామమునకు తహసీల్దార్ ద్వారా అనుమతి పొంది, దాచారం గ్రామమునకు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక పోలీసులు,టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా కలిసి శుక్రవారం సాయంత్రం పట్టుకున్నట్లు తెలిపారు.రహీంఖాన్ పేటకు చెందిన బిల్లవేణి శేఖర్,రుద్ర రాజశేఖర్ మరియు తిప్పాపూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి శ్రీహరిలపై కేసు నమోదు చేశామని ఎస్ ఐ తెలిపారు.

# బస్సు సౌఖర్యం కోసం మంత్రికి వినతి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



సిద్దిపేట నుండి వయా చిన్నకోడూరు మీదుగా ఇల్లంతకుంట వరకు బస్సు సౌఖర్యం కల్పించాలని అనంతారం గ్రామ యువకులు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందించారు.గ్రామానికి చెందిన బట్టి భరత్ మరియు తీగలు నిఖిల్ లు వినతి పత్రం సమర్పించారు.సిద్దిపేట డిపోకు చెందిన బస్సు ప్రతి రోజు ఇల్లంతకుంట వరకు 4 ట్రిప్పులు నడపాలని వినతిలో కోరారు.స్పందించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం సిద్దిపేట డిపో మేనేజర్ ను యువకులు కలిసి సమస్యను వివరించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన మంత్రి కి మండల ప్రజల తరపున యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్ వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని కంది కట్కూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని జిల్లా సిడిపిఓ ఉమారాణి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.అమ్మ పేరున ఒక చెట్టు అనే కార్యక్రమం పేరుతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే చెట్లు ఎంతో అవసరం అన్నారు.స్వచ్ఛమైన గాలి చెట్ల ద్వారానే లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు చంద్రకళ,సూర్యకళ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు అనుపోజు రాజు,అంగన్ వాడి ఉపాధ్యాయులు లక్ష్మీ ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలూ అవసరమే

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్ అన్నారు.వివిధ స్థాయిల్లోని పలు క్రీడాంశాల్లో ప్రతిభను కనబర్చిన కళాశాల విద్యార్థులకు శుక్రవారం అభినందన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. గురువారం మైభారత్ ఆధ్వర్యంలోనిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన జట్టును అభినందించారు. 17 ఏళ్లలోపు ఎస్ జిఎఫ్ చెస్ పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన గ్నాజగి దేవిశ్రీ హర్షిణి ని, 19 ఏళ్లలోపు బాస్కెట్ బాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి కి ఎంపికైన పి.శైలజ, శరణ్య లను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, అధ్యాపకులు కేశినేని తిరుపతి, రిజ్వానా, ఈ.రాజయ్య, ఎన్.జగన్ పాల్గొన్నారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 24, ప్రభాతవా





ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది ఏప పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఎసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయని, మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు.జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.


# వర్షాభావం వల్ల ధాన్యం తడవకుండా అప్రత్తంగా ఉండాలి

అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి టెలీకాన్ఫరెన్స్
....పలు సూచనలు

**చండూరు,24అక్టోబర్,ప్రభాతవార్త:** రానున్న రెండురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్ర నిర్వాహకులు,రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ధాన్యం సేకరణపై శుక్రవారం రెవెన్యూ, పౌరసరఫరాలు, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలోఉన్న ధాన్యాన్ని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లుకు తరలించాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలులో పూర్తి నిబంధనలు పాటించాలని ,కొనుగోలు కేంద్రాలలో వర్షం కారణంగా స్థలం దష్టిలో ఉంచుకుని కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రెగ్యులేట్ చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు రైతులకు సూచనలు చేయాలని ఆమె అన్నారు.వర్షాలు తగ్గేవరకు రెండు మూడు రోజులు వరికోతలు లేకుండా



అవగాహన కల్పించాలని, కోసిన ధాన్యం సులభంగా తడిసిపోయే అవకాశం ఉందని,అలా కాకుండా పంటమీద ఉన్నప్పుడు ఎలాంటి నష్టం కలగదని ఈ విషయాన్ని రైతులకు అధికారులు స్పష్టంగా తెలియ జేయాలన్నారు.ఈ విషయంపై డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు సమావేశం నిర్వహించి, హార్వెస్టర్లకు, రైతులకు అవగాహన కల్పించా లన్నారు. కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్‌లు సిద్ధం చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిదంగా ధాన్యం ఆరబెట్టు కోవడం, తూర్పారపెట్టుకోవడం వంటి వాటికి టార్పాలిన్‌లతోపాటు ప్యాడీ క్లీనర్లు, డ్రయ్యర్లు సిద్ధంగా ఉంచుకోవాలని, కొన్న ధాన్యం వెంటనే తరలించేలా లారీలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి రోజు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలు, తేమశాతం అన్నింటిని రికార్డులలో నమోదు చేయాలని, ట్యాగింగ్, మిల్లులకు పంపే క్రమంలో చెత్తా చెదారం సంచులో నింపవద్దని,జాగ్రత్త వహించా లని, లేని ఎడల సెంటర్ నిర్వాహకులు, సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. నాణ్యతలేని ధాన్యం మిల్లులకు పంపవద్దన్నారు. తహసీల్దార్లు వారి పరిధిలోని కేంద్రాలను పర్యవేక్షించాలని,రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, ఇందుకుగాను ఓపి, ఎంఎస్‌పి ధాన్యాన్ని వేగవంతం చేయాలన్నారు. రైస్ మిల్లర్లు ఎవరైనా బ్యాంక్ గ్యారెంటీ సమర్పించ నట్లయితే తక్షణమే మిల్లర్లతో మాట్లాడి పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోయినట్లయితే వెంటనే ప్రారంభించాలని,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ అదనపుకలెక్టర్ శ్రీనివాస్ ధాన్యం సేకరణపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులకు పలు సూచనలు చేశారు.జిల్లా పౌరసరఫరాలఅధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్,తదితరులు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.




## కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ నియామకానికి ధరఖాస్తుల ఆహ్వానం

...ఎంఈవో అంజయ్య



**చింతపల్లి,24అక్టోబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలంలోగల కస్తూరిబా బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ నియామకానికి మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసు కోవాలని ఎంఈవో ఎస్.అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక అసిస్టెంట్ కుక్ భర్తీకి ఈ నెల 25నుండి 27వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులు 7వ తరగతి ఉత్తీర్ణత పొంది,40సంవత్సరాలలోపు వయస్సు కలిగిన మహిళలు అర్హులని, వంటలో అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి,అర్హతగల మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ ధరఖాస్తులను చింతపల్లి మానవ వనరుల విద్యాకేంద్రంలో అందజేయాలని ఎంఈవో ప్రకటనలో పేర్కొన్నారు.

# నలుగురు నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం

...ఇఎల్వీ భాస్కర్ ఫౌండేషన్
...ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున సహాయం
...విద్యార్థుల కల సాకారానికి ఈఎల్వీ ఫౌండేషన్ తోడ్పాటు
....పేదలకు అండగా నిలుస్తున్న ఫౌండేషన్
...పలువురి అభినందనల వెల్లువ

**గట్టుప్పల్,24అక్టోబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాలోని పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచింది ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్.ఒకేరోజు నలుగురు నిరుపేదఎంబిబిఎస్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి, సమాజంలో మానవతా విలువలకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.

నలుగురు విద్యార్థులకు ఆర్థిక సహాయం: చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర మధుశ్రీ,మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన ఈద గిరి,కొండమల్లేపల్లి మండలం ఎస్సీ కాలనీకి చెందిన అందుగుల తేజశ్రీ,అందుగుల ప్రవల్లికలు తమ కష్టనష్టాలతో ఎంబిబిఎస్‌లో ర్యాంకులు సాధించినప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ ఛైర్మన్ ఈఎల్వి భాస్కర్ సూచనల మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ చేతులమీదుగా ఒక్కొక్కరికీ రూ.50వేల చొప్పున మొత్తం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం



అందించారు.ముందుందు వారి వైద్య విద్యపూర్తి చేసేవరకు ఫౌండేషన్ తరుపున సహకారం అందిస్తామని అశోక్ తెలిపారు.

**మర్రిగూడలో వైద్య విద్యార్థి గిరికి ప్రత్యేక సహాయం :**

మర్రిగూడకుచెందిన ఈద గిరి కథ పేదింటి ఆణిముత్యంగా మారింది.తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా,తల్లి గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్నారు .దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని చూసి స్పందించిన ఈఎల్వీ ఫౌండేషన్ విద్యార్థి గిరికి రూ.50వేలు ఆర్థిక సహాయం అందించింది. మర్రిగూడలో విద్యార్థి ఇంటికి ప్రత్యేకంగా వెళ్లి మాట్లాడిన ఇఎల్వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఫౌండేషన్ తరుపున పూర్తి ఎంబిబిఎస్ చదువుకు సహ కరిస్తామని హామీ ఇచ్చారు.

**...నా చదువుతో ఫౌండేషన్ పేరు నిలబెడుతాను: విద్యార్థి గిరి**

ఫౌండేషన్ సహకారంతో తన కలలు నిజమయ్యాయని విద్యార్థి గిరి ఆనందం వ్యక్తం చేశారు.తన చదువుతో భాస్కర్ ఫౌండేషన్ పేరు నిలబెడతానని తెలిపారు.తల్లి నరసమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ భాస్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు,యువత, అభిమానులు పాల్గొన్నారు. సమాజంలో విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకుఅభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉచిత పశువైద్య శిబిరం

**మర్రిగూడ, 24అక్టోబర్,ప్రభాతవార్త:**



మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామంలో శుక్రవారం పశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 14గేదెలు,4 ఆవులకు చూడిపరీక్షలు,9 గేదెలకు,6 ఆవులకు గర్భకోశవ్యాధి చికిత్సలు అందించామని డాక్టర్ సురేందర్ తెలిపారు.10 ఆవులు,4దూడలకు సాధారణ టీకాలు వేసినట్లు ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా గాలికుంటువ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా 46 ఆవులకు ఎద్దులకు,62గేదెలు,దూడలకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.సురేందర్, డా,యమున,ఫసియొద్దిన్,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.

**నార్కట్పల్లి ప్రభాకర్ అక్టోబర్ 24** నార్కెట్ పల్లి పట్టణానికి చెందిన కొత్త యాదయ్య. కుమారుడు శేఖర్.దశదిన కర్మ లో పాల్గొన్న తాజా మాజీ



ఎంపీటీసీ ల జిల్లా ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, జాల యాదమ్మ , వేముల నర్సింహా. వేముల సత్తయ్య, నార్కెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, పుల్లెంల కృష్ణ, కొండ కృష్ణ, పుల్లెంల మహేష్ ,కమ్మంపాటి రాములు,కొండ ఆంజనేయులు, కొండ సత్తి. తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి మందలించడంతో యువకుడి ఆత్మహత్యాయత్నం..

చికిత్స పొందుతూ మృతి

**చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :** తండ్రి మందలించడంతో మనస్తాపం చెందిన ఒయువకుడు క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. చిట్యాల ఎస్ఐ మామిడి రవి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన రుద్రారపు చందు (25) ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ ఉదయం చిట్యాలలోని మెకానిక్ షాపుకు వెళ్లి రాత్రికి ఇంటికి తిరిగి వచ్చేవాడు. గత కొన్ని రోజులుగా ఇంటికి ఆలస్యంగా వస్తుండటంతో తండ్రి రుద్రారపు భిక్షం మందలించాడు. దీంతో మనస్తాపం



చెందిన చందు ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయి మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో క్రిమిసంహారక మందు సేవించి పడిపోయాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం అతడిని నార్కెట్‌పల్లి లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం చందు మృతి చెందాడు. మృతుడి తండ్రి భిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అలుగుబెల్లి

**ప్రభాతవార్త కేశపల్లి అక్టోబర్ 24**

ఈరోజు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా మధురానగర్ డివిజన్ ఇంచార్జ్ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ వి. నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం మధురా నగర్ డి బ్లాక్ ఏరియాలో ప్రచారంలో పాల్గొన్నామని పత్రికా సమావేశంలో తెలియజేసిన టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్ రెడ్డి. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతి పదంలో దూసుకుపోతుంది పేదలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, జి ప్లస్ వన్ ఇందిరమ్మ ఇండ్లు ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, జిహెచ్ఎంసి అభివృద్ధి, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి కల్పనతో అనేక సంక్షేమ కార్యక్రమాలు



తో అభ్యర్థి గెలుపు ఖాయమని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొండపాటి ఆదిరెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ,మహేష్ చౌదరి, జై మధురాజా ,ప్రసాద్ నవీన్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కార్తీక మాసం మూడవ రోజు పూజా మహోత్సవం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 24**



పవిత్ర కార్తీక మాసం మూడవ రోజు సందర్భంగా నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తి పరవశంలో పూజా కార్యక్రమం అద్భుతంగా జరిగింది. ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతుల ఆచార్యత్వంలో మంత్రోచ్చారణలతో, సుగంధ ధూప దీపాలతో దేవాలయం అంతా భక్తి పరవశంతో మార్మోగింది.దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మంగమ్మ దంపతులు స్వయంగా పాల్గొని, ప్రతి కార్యక్రమం సాఫల్య వంతంగా జరగడానికి ప్రత్యేక శ్రద్ధ చూపారు.భక్తులు !! నార్కెట్పల్లి ప్రాంత భక్తజనులు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి, నైవేద్యాలు సమర్పించి,హర హర మహాదేవ నినాదాలతో ఆలయమంతా మార్మోగేలా చేశారు.ఈ పూజా కార్యక్రమంలో జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, తెల్లురి సత్తమ్మ, దుడిమెట్ల స్రవంతి, రాజపాక సుజాత, జెరిపోతుల భరత్, సంతోష్, మంద దయాకర్, రఘు తదితర భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ విధంగా కార్తీక మాస పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతున్నాయి.భక్తి – శ్రద్ధ – సమర్పణతో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శివానుగ్రహం లభిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. కార్తీకమాస ఉత్సవాలు ఈ మాసం అంతా ప్రతిరోజు ప్రాతః ప్రదోష కాలాలను జరుపుతునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ అర్చకులు మరియు చైర్మన్ కోరారు.

## దాతలకు ఘన సన్మానం

### ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 24** పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆలయానికి చుట్టూ 5 లక్షల వ్యయంతో గ్రిల్స్,స్టీల్ గేట్లు చేయించి ఆలయ అభివృద్ధికి తోడ్పడిన పట్టణ కేంద్రానికి చెందిన యాదవేంకన్న సునీత దంపతులు కార్తీక మాసం శివాలయం లో జరిగిన కార్యక్రమం లో భాగంగా వారిచేతుల మీదిగ ప్రారంభించారు. యాదవ్ వెంకన్న దంపతులు ఆలయ అభివృద్ధికి పలుమార్లు తమ సహాయ సహకారాలను అందిస్తున్నందుకు అర్చకులు, చైర్మన్ మరియు భక్తులు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ స్వామివారి శేష వస్త్రాలతో చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు చైర్మన్ మాట్లాడుతూ సేవా దృక్పథం కలిగిన దాతలు ముందుకు వచ్చి ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమం లో చైర్మన్



పులెమ్ల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ దంపతులు, ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి దంపతులు, పాలక మండలి సభ్యులు జెరిపోతుల పద్మ, కర్నాటి రమాదేవి, వడ్డెగోని నాగమణి,వేముల మాధవి, లక్ష్మి, తెల్లురి సత్తమ్మ, దూదిమెట్ల స్రవంతి, పద్మ, జెరిపోతుల భరత్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చందు మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

### మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసిన దైద



**చిట్యాల రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు రుద్రారపు చందు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి



దైద రవీందర్ ఆపార్టీ జిల్లా నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డితో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి చందు మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను మనోధైర్యాన్నిచ్చి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం దహన సంస్కారాల నిమిత్తం రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో చిన్నకాపర్తి, పెద్దకాపర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్, నీలకంఠం లింగస్వామి నాయకులు మామిడి నగేష్, ఆవుల రమేష్, చుక్క గణేష్, మామిడి ప్రశాంత్, కొత్త నాగరాజు, ఎండీ ఉమర్, చిలివేరు మల్లిఖార్జున్ , ఎండీ రెహమత్, శ్రీకాంత్ ఉన్నారు.

## గ్లోబల్ శాంతి పురస్కారం అందుకున్న సత్యనారాయణ

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:** మెట్టుపల్లి పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యా యులు ఆర్.యు. పి. పి.టీ. ఎస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు వివిధ జిల్లా అవార్డులు, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన అల్లకట్టు సత్యనారాయణ కు అంతర్జాతీయ ఐక్య రాజ్య సమితి దినోత్స వము సందర్భంగా వివిధ సేవలకు గాను శుక్రవారం గోల్డెన్ ఎరా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ వారు గ్లోబల్ శాంతి పురస్కారము ప్రశంసా పత్రం అంద జేశారు.




## బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో విద్యార్థి విప్లవం...రాజకీయ చైతన్యం వైపు అడుగు



**నార్కట్పల్లి ప్రభాకర్ అక్టోబర్ 24** మూడవ రోజు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో హెల్ప్ డిస్క్ విద్యార్థి విప్లవ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సీపీజీట్ లో ర్యాంకు సాధించి యూనివర్సిటీలో అడుగుపెడుతున్నటువంటి విద్యార్థులకు స్వాగతం పలుకుతూ.విద్యార్థుల్లో రాజకీయ చైతన్యం, హక్కులపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించబడింది, విద్యార్థుల సమస్యలు కేవలం విద్యా పరిమితిలో కాకుండా సమాజ అభివృద్ధి దిశగా మలుపు తిప్పాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగింది... బి.ఆర్.ఎస్.వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ,"విద్యార్థి ఉద్యమం అంటే కేవలం నిరసన కాదు అది మార్పుకు నాంది. రాజకీయ చైతన్యం లేకుండా విద్యార్థి సమాజం బలహీన మవుతుంది. సమాజ మార్పు విద్యార్థి ఆలోచనతోనే మొదలవుతుంది," అన్నారు.అలాగే ఆయన విద్యార్థులను ఉద్దేశించి "రాజకీయాల్లో నీతి, నాయకత్వంలో నిబద్ధత ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. ప్రతి విద్యార్థి ఆలోచన ఒక్క చినుకు అయితే, ఆ చినుకులతోనే విప్లవం ఉద్భవిస్తుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి నాయకులు శివ అశోక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు

**నార్కట్ పల్లి, ప్రభాతవార్త అక్టోబర్ 24**



నార్కట్ పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989,90 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు తోటి స్నేహితుడు చొల్లేటి శివ తండ్రి చొల్లేటి ప్రసాద్ కుమారుని కోల్పోయి పుట్టాడు కష్టాల్లో ఉండడంతో చిన్ననాటి పదో తరగతి పూర్వ విద్యార్థులు అందరు కలిసి 31 500 రూపాయలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. అనంతరం పూర్వ విద్యార్థి దేవర్కొట్టి నారాయణ మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల కేంద్రంలో చిన్న వ్యాపారం చేస్తూ కుమారుని కోల్పోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు అందరం కలిసి ప్రసాద్కు అండగా నిలిచి స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని చాటి చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, పి షణ్ముఖ చారి, నడిపెల్లి సత్యనారాయణ, గంటోజు శ్రీనివాస చారి, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లా పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**రౌడీ షీటర్స్ ల కదలికలపై ప్రత్యేక నిఘా**

**నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ టౌన్ అక్టోబర్ 24, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలో రౌడీ షీటర్స్ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో వివిధ కేసులలోని దాదాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షీటర్లను పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా పరిధిలో రౌడీ షీటర్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలు ఉన్నాయని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు ఆర్థిక భూ సెటిల్మెంట్లు లాంటివి చేస్తూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తప్పు చేస్తే ఎంతటి వారినైనా చట్టం నుంచి ఎవరు తప్పించుకోలేరని ఇప్పటికే పలువురికి శిక్షలు విధించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా అసాంఘిక నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెక్షన్ యాక్ట్ పీడీ యాక్ట్ నమోదు చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. సత్ప్రవర్తంతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి తోడపడాలని సూచించారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రజారక్షణకు జిల్లా పోలీసు ఎల్లప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి శివరాంరెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్ ఐ హరిబాబు, టూ టౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్సై సైదా బాబు తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం..

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 24** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు.



శుక్రవారం నార్కెట్పల్లి మండలంలోని చౌడంపల్లి గ్రామంలోని వరలక్ష్మి కాటన్ మిల్లులో సి సి ఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే ఉత్పత్తులను విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

**తుర్కపల్లి ,అక్టోబర్ 24 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయినా వరంగల్ రైతు సభ తీర్మానంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జహంగీర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా కింద కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 మాత్రమే రైతు భరోసా వేస్తున్నారని ఇచ్చిన హామీ 15000 వెంటనే అమలు చేయాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర మొత్తంలో 60 శాతం మాత్రమే పూర్తి చేశారని మిగిలిన నలభై శాతం కూడా వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పసల్ యోజన పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని వరంగల్ సభలో ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదన్నారు. రైతులకు పోయిన యాసంగికి రావలసిన 500 రూపాయల బోనస్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో మొన్న కురిసిన ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందివాలన్నారు. రైతులు వేసంగి పంటకు సిద్ధమవుతున్న వేల వెంటనే అన్నారు 10 సంవత్స రాలుగా విడుదల చేయని రైతులకు కావలసిన ఆ మాది డబ్బులను వెంటనే



విడుదల చేయాలన్నారు. రైతులు వానాకాల పంట కోతలు మొదలైనవి కావున అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు సెంటర్లను అన్ని చోట్ల వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీ నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు శత్రు నాయక్, చిన్న చలమయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా , జక్కుల వెంకటేశం గోర్ల రామ చంద్రం, పాముల రామచంద్రం, మేకల పాండు, ఆకుల శీను,, గుండ బోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, కానుగంటి భాను, బొడ్డెల్లి శీను పాల్గొన్నారు

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

**....ఆర్డీవో శ్రీదేవి**

**చందూరు, 24అక్టోబర్, ప్రభాతవార్త:**

రాబోయే రెండు మూడు రోజులు వర్షాభావ సూచనలు ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణలో అధికారులు, సెంటర్ నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని చందూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వాతావరణశాఖ తెలిపిన ప్రకారం రాబోయే మూడురోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులను అప్రమత్తం చేస్తూ అధికారులు తగు సూచనలు అందించాలని అన్నారు. అధికారులు కొనుగోలు సెంటర్లను విధిగా సందర్శించాలని, వాతావరణ విషయాలను రైతులకు తెలియపరిచి వరి కోతలు చేయకుండా రైతులకు సూచనలు అందించాలని, ధాన్యం తేమ శాతం 17కు మించకుండా, రైస్ మిల్లుల వద్ద అవకతవకలు జరుగకుండా ధాన్యం సేకరణ జరిగేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్‌శాఖ వారికి తెలిపారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, హార్వెస్టర్ యజమానులు వరికోతలు చేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డివిజన్‌లోని తహసీల్దార్లు, మండల వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# జాతీయ గణాంక విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం

**జాతీయ గణాంక కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్ అజిత్ కుమార్ వెల్లడి**



**నల్గొండ రూరల్ అక్టోబర్ 24, ప్రభాత వార్త:** 2025 26 సంవత్సరానికి గాను వర్షాకాలం పంటకు సంబంధించి పంటల విస్తీర్ణం, పంటల రకాలు, నీటి వసతి, తదితర అంశాలను అధ్యయనం చేసే నిమిత్తం జాతీయ గణాంక విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు జాతీయ గణాంక కార్యాలయం ( నేషనల్ స్టాటిస్టిక్ ఆఫీస్) తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్. అజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, అన్నేపర్తి గ్రామంలో సుమారు 20 సర్వే నంబర్లలో పంటపొలాలను పరిశీలించారు. ముఖ్యంగా 20 సర్వే నంబర్లలో నాలుగు విభాగాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల పంటలు, నీటి వసతి, విత్తన రకం, తదితర అంశాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .ప్రతి సంవత్సరం ఆయా సీజన్లో జాతీయ గణాంక విభాగం ద్వారా ఇలాంటి అధ్యయనం చేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నల్గొండ తహసిల్దార్ కే. పరుశురాం, ఎంపీఎస్ఓ శేఖర్ రెడ్డి, గ్రామ పాలనాధికారి తదితరులున్నారు.

# సాంప్రదాయ బద్ధంగా భగిని హస్త భోజనం

**రాజాపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:**



దీపావళి పండుగ తర్వాత నిర్వహించే భగిని హస్త భోజనం రాజపేట మండలంలో పలువురు సాంప్రదాయంగా చేపట్టారు. చిత్రగుప్త జయంతి గా పిలవబడే ఈ కార్యక్రమం రోజు సోదరులకు తన సోదరి ఇంటికి ఆహ్వానించి రుచికరమైన భోజనాన్ని వడ్డించడం సాంప్రదాయంగా కొనసాగుతుండగా, రాజపేటకు చెందిన నంగునూరు రాజు సోమయ్య సోదరి రాణి జగదేవపూర్ గ్రామానికి ఆహ్వానించి సాంప్రదాయంగా భోజనాన్ని అందజేశారు. తన వివాహం జరిగినప్పటినుండి సోదరులను ఆహ్వానించి భగిని హస్త భోజనాన్ని రాని అందజేస్తున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి పాటుపడుతుంది

ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ అక్టోబర్ 24 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి పాటుపడుతుందని భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని 58 కల్యాణ లక్షి ్మ చెక్కులు ఒక షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తాసిల్దార్ దశరథ, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఆర్ ఐ లు కరుణాకర్ రెడ్డి, మనోహర్,



మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కంకల, కిష్టయ్య, నాయకులు నూతి రమేష్, గరిసె రవి, బెలిదే నాగేశ్వర్, ఉలిపె మల్లేశం, బాతరాజు బాల నరసింహ, బద్దం సంజీవరెడ్డి, ధైవ దినం, గుండు దానయ్య, ఇక్కుర్తి స్వామి, బత్తిని సహదేవ్, చిలుగూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న, కొండూరు సాయి అబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*మోత్కూర్ అక్టోబర్ 24 ప్రభాతవార్త*



కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన వరి పత్తి రైతులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవడంతో పాటు, వరి పత్తి కొనుగోళ్లలో ఉన్న నిబంధనలు సడలించాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూఅకాల వర్షాలతో కోత కొచ్చిన వరి నెలకొరిగిందని, మార్కెట్లలో ఉన్న వరి దాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం జరిగడమే కాక, వర్షాల వల్ల వరిదాన్యం అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తరలించడం కష్టంగా మారడంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి అనేక రకాలుగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా చేతికి వస్తున్న పత్తి భారీ వర్షాలతో రంగు మారే ప్రమాదం ఉందని, ఇప్పటికే తీసిన కొంత పత్తికి గిట్టుబాటు ధర లభించక పోవడం సి సి ఐ కేంద్రాలలో అమ్ముకోవడానికి నిబంధనలు అడ్డువస్తుండటంతో, ఇండ్లలో నిల్వచేసే అవకాశం, ఆర్థిక స్థోమత లేని రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన దాన్యానికి కూడ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రైతుల ఖాతాల్లో జమ కాలేదని వెంటనే బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయ్యాలని కోరారు. అధిక వర్షాలు అతివృష్టి కారణంగా రైతులు పడించిన వరి పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్ట పోయారని, వ్యవసాయ శాఖ అధికారులతో పంట సర్వే చేయించి, నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించడంతో పాటు, కొనుగోళ్లలో ఉన్న నిబంధనలు సడలించి, అన్ని విధాల ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పసునూరి చంద్రారెడ్డి పాల్గొన్నారుపాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*వలిగొండ అక్టోబర్ 24 ప్రభాతవార్త*

:విద్యార్థులు పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం వలిగొండ మండలం టేకుల సోమారం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ లో ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారని, రోజు వస్తున్నారా అని ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సంవత్సరం 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం ఎంత వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అందరూ కూడా ఇప్పటినుండే వార్షిక పరీక్షల కోసం ప్రిపేర్ కావాలని సూచించారు. రోజు స్కూల్ కి రావాలి. ఎట్టి పరిస్థితుల్లో కూడా సెలవులు పెట్టకూడదు అన్నారు. 10 వ తరగతి అత్యధిక మార్కులు సాధిస్తే మీకు బాసర ట్రిపుల్ ఐటి లాంటి పెద్ద ఇనిస్టిట్యూట్ లో సీటు వస్తుందని, దానితో మీ భవిష్యత్ బాగుంటుందని జీవితంలోలో స్థిర పడవచ్చన్నారు. గత విద్యా సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ఇస్తూ మీ తల్లిదండ్రులకు



సన్మానం చేయడం జరుగుతుందని, అలాగే జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం ఐకెపి కేంద్రాన్ని ఆయన పరిశీలించి వీరువాకులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ధాన్యం వ్యాసాలు వచ్చాయని, కురిసిన వర్షానికి ధాన్యం ఎంతవరకు నానిందని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం రాశులకు సరిపోను టార్పాలిన్ కవర్లు ఉన్నాయని, రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పద్య, సాంఘిక నాటిక పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

*మిర్యాలగూడ. అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ సంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో 2026 మార్చ్ నెలలో నిర్వహించనున్న జాతీయస్థాయి పద్య, సాంఘిక నాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాకేంద్రం అధ్యక్ష, కార్యదర్శులు పరిమి రామావతారం, పులి కృష్ణమూర్తి లు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతి రెండేళ్ల కొకసారి జాతీయస్థాయి పద్య సాంఘిక నాటక, నాటిక పోటీలు నిర్వహిస్తున్న సంస్థ తమదేనన్నారు. నందిని అవార్డ్స్ 2025 పేరిట మార్చ్ 2026లో జరుగనున్న పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న పద్య, సాంఘిక నాటిక సంస్థలు శాస్త్రీయ జానపద నృత్య కళాకారులు నవంబర్ 1నుంచి 30లోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. జనవరిలో దరఖాస్తులు పరిశీలించి మిర్యాలగూడ పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో 2026 మార్చి 7 నుంచి 15 వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే నాటక కళాకారులకు రూ 50వేల పారితోషికంతో పాటు బహుమతి సొమ్ము అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి పుల్ల పట్ల వెంకట



లక్షీ ్మనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి ఉపేందర్, వీర ప్రతాప్, ఎల్లయ్య, సత్యనారాయణ ు పాల్గొన్నారు.




## పుట్టినరోజు పురస్కరించుకొని విద్యార్థిని స్నాక్స్ వితరణ



*రామన్నపేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త*

మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థిని వేముల పల్లవి పుట్టిన రోజు సందర్భంగా " అమ్మ పేరుతో ఒక చెట్టు " అనే కార్యక్రమంలో భాగంగా మొక్క నాటి, అనంతరం ప్రత్యేక స్టడీ అవర్స్ లో ఉన్న 9వ,10వ తరగతులలో 70 మంది విద్యార్థులకు తన వంతుగా స్నాక్స్ (అరటిపండ్లు ) అందించింది. గెజిటెట్ ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి వేముల పల్లవిని, తల్లిదండ్రులను పాఠశాల తరపున అభినందించారు. ఇదే స్ఫూర్తితో అందరు విద్యార్థులు ఉండాలని , బాగా చదివి పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభను చాటి పాఠశాలను మండలంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, త్రివేణి ప్రసాద్, రేవతి, మంజుల, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత, గాదె పారిజాత, అమరయ్య, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

*బీబీనగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:*



రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు అన్నారు. మండలంలోని జంపల్లి, లక్షీ ్మదేవి గూడెం, రాముని గుండ్ల తండా, గుర్రాల దండి, ఎర్రబెట్టి తండా పెద్ద పలుగుతండా, అన్నం పట్ల, బీబీనగర్ గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్నధాన్యానికి 500 బోనస్ ను ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవీందర్, ఏపిఎం మీనా, శ్రీలత, పరుశురాం, నర్మదా, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు అన్యాయం చేస్తున్న డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ హమాలీ పనిచేయుచున్న కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆయనపై చర్యలు తీసుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కి తమ గోడును వినతిపత్రం అందించి హమాలీ కార్మికులు విన్నవించుకున్నారు. ఈ సందర్శంగా ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం మాటాలడుతూ నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సురక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్ధన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది. సాగర్ డీలర్ షిప్



తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగినది. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి సిమెంట్ కంపెనీలకు సంబంధించిన నర్సంపేట డీలర్స్ అయినా శ్రీనివాసులు సాగర్‌లపై చర్యలు తీసుకొని సజావుగా మా కార్మికుల హమాలీ పనులు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం, ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్ధన్, ఇప్ప బాబు, కుమారస్వామి, ఐలయ్య పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

*ఖమ్మం లీగల్*

ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి చంద్రశేఖర రావు అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ సామాజిక న్యాయం అందరికీ అందాలంటే ప్రభుత్వ సంస్థలు సక్రమంగా పని చేయాలనీ, బలహీన వర్గాలకు న్యాయం అందాలంటే ప్రతి ఒక్క విద్యార్థి చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిపీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట, ఆక్టోబర్ 24, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణానికి చెందిన ద్వారకపేట వాస్తవ్యులు వేల్పుల కవిత భాస్కర్ దంపతుల కూతురు వేల్పుల ప్రణీత నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ శుక్రవారం పాల్గొని చిన్నారిని ప్రణీతను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్రం కుమార్, కొమ్ము వినయ్, వేల్పుల కృష్ణ, మైదం రాకేష్, కొత్తగట్టు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు రాజేందర్

**నర్సంపేట,ఆక్టోబర్ 24,ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణానికి చెందిన ఓర్సు రాజేందర్‌ను బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓర్సు రాజేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గంలో గత పదిహేను సంవత్సరాలుగా బీసీల బలోపేతానికి నిత్యం కృషి చేస్తున్న డ్యాగల శ్రీనన్న పోరాటాలను చూసి నేను కూడా బీసీ సమాజం మార్పు కోసం, అభివృద్ధి కోసం క్షేత్ర స్థాయిలో నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ బీసీ ల సమస్యలపై పోరాటం చేస్తానని తెలుపుగా డ్యాగల శ్రీనన్న నన్ను గుర్తించి నర్సంపేట నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉందని అన్నారు. డ్యాగల శ్రీనన్న నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతంతో పాటు ఐక్యత కోసం నావంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా నా నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి ఓర్సు ముత్తయ్య, బీసీ సంఘం నాయకులు, ఓర్సు ఇంద్రయ్య, సాయికుమార్, సారంగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నకొడుకుపై దాడిచేసిన బాబాయ్

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

కుటుంబ కలహాలతో సొంత అన్నకొడుకుపైల ఓ వ్యక్తి గొడ్డలితో దాడి చేసిన సంఘటన మండలంలోని రాములు నాయక్ తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తండాకు చెందిన భూక్య ప్రసాద్‌కు చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో బాబాయి అయిన భూక్య వీరన్న వీరి ఆలన పాలన చూసుకున్నాడు. గత కొంత కాలం నుంచి ప్రసాద్ తాగుడుకు బానిస కాగా ఇంట్లో తరుచుగూ గొడవలు జరుగుతున్నాయి. గురువారం సాయంత్రం గొడవ జరిగింది. అదేవిధంగా శుక్రవారం ఉదయం కూడా మరో మారు గొడవ జరగడంతో వీరన్న ప్రసాద్‌పై గొడ్డలితో దాడి చేశాడు. దీంతో ప్రసాద్ తీవ్ర గాయాలు పాలు కాగా చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్ఐ అరుణ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 22 షాపులకు 755 దరఖాస్తులు

**నర్సంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త**

నర్సంపేట ఎక్సైజ్ పరిధిలో వైన్ షాప్ టెండర్లకు 755 దరఖాస్తులు వచ్చినట్లు సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. 2025-27 సంవత్సరాలకు గాను వైన్స్ షాపు నిర్వాహణ కోసం ప్రభుత్వం టెండర్లు పిలువగా నర్సంపేట ఎక్సైజ్ పరిధిలో 22 షాపులకు గాను 755 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 27న కలెక్టర్ సమక్షంలో వరంగల్‌లోని ఉర్సు గుట్ట సమీపంలో గల నాని గార్డెన్స్‌లో దరఖాస్తుల దారుల సమక్షంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు.

# మానవ మనుగడ కోసం మొక్కలు పెంచాలి

**దుగ్గొండి, అక్టోబర్ 24., ప్రభాతవార్త**



మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ పక్వాడ్‌లో భాగంగా పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు పచ్చదనం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, సుశీల, విజయలక్ష్మి, సంధ్యారాణి, రజిని, ఎస్కే అహ్మద్, జుమ్మిలాల్, మహేష్, శ్రీనివాస్, పోలీసులు రంజిత్‌కుమార్, ప్రదీప్‌కుమార్, కత్తి రాజు, పూర్ణచందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-డిఎంహెచ్ఓ డా. సాంబశివరావు**

**చెన్నారావుపేట, ఆక్టోబర్ 24,ప్రభాతవార్త**



వైద్య సిబ్బంది ప్రజలకు ఏళ్లవేళలా అందుబాటులో ఉంటూ ఆరోగ్య కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులను పరామార్శించి వారికీ అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ఇంకా వ్యాపించే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల వారిగా తమకు నిర్దేశించిన లక్ష్యాన్ని సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట వైద్యాధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేర్ బేలుహ, హేమలత, సూపర్ వైజర్లు ప్రేమలత కీర్యా, ఫార్మసిస్ట్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సందీప్ రెడ్డి

**నేరేడుచర్ల అక్టోబర్ 24 ప్రభాతవార్త**

ఈనెల 25,26 న హుజూర్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కోరారు. ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వ తరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్



కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నట్లు,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్స్యూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్‌లు తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకోని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యూమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉచిత బస్, ఉదయం టిఫిన్, మధ్యహ్నం భోజనం,సాయంత్రం స్నాక్స్ లు అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సాధించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆకాంక్షి ంచారు

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

## పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ

**గరిడేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**



నియోజకవర్గ కేంద్రమైన హుజూర్నగర్ పట్టణంలో శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రాయని గూడెం సింగిల్ విండో చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ స్థాయికి తగ్గ ఉద్యోగాన్ని పొందాలని కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారు 250 కంపెనీలు రావడం విశేషమని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ప్రతి ఒక్కరికి ఐదు కంపెనీల్లో ఇంటర్వ్యూ చేసుకునే అవకాశం ఉందని దాని ద్వారా వారి అర్హతను బట్టి ఉద్యోగం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభు త్వం ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువత కోసం ప్రత్యేక దృష్టి పెట్టి వివిధ కంపెనీలతో చర్చించి జాబ్ మేళా ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

## నేలకు వరిగిన వరి

**నేరేడుచర్ల, అక్టోబరు 24 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోగత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట నేలకొరిగి అన్నదాత అపార నష్టం వాటిల్లింది, రెండు నెలలుగా వర్షాలు విడిచి పెట్టక పోవడం ప్రస్తుతం తుఫాను రావడంతో ఏపుగా పెరిగిన వరి పంట నేల పోయింది. గాలి కొద్దిగానే ఉండడంతో పంట నష్టం తీవ్రత తక్కువగా ఉంది. ఇటీవల వరి పంటకు వివిధ రకాల తెగుళ్ల సోకడంతో పురుగు !! దుల పిచికారి ఎక్కువగా చేశారు. యూరియా కొరత తీవ్రంగా ఉన్నప్పటికి వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వరి పొడవుగా పెరగడ వర్షాలకు పెరిగిన వరి పడిపోయింది. నేరేడుచర్ల మండలంలోని పలు గ్రామాలలో ఇదే పరిస్థితి నెలకొంది. నేరేడుచర్లలోని నర్స య్యగూడె ఒంటెద్దు ప్రభాకర్రెడ్డికి చెందిన 11 ఎకరాల పొలంలో వరిపంట నేలకొరిగిపోయింది. మండలం పరిధిలోని పలు గ్రామాలలో కూడా వరిష దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా రెండు రోజులపాటు వర్షాలు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్త నేపథ్యంలో వరి పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. నష్టపోయిన పంట వివరాలను సేకరించి రైతాంగాన్ని ఆదుకోవాలని పలువురు రై వ్యవసాయాధికారులను కోరుతున్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పోరాటాలకు సిపిఐ ముందు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12 వేల ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ అయ్యి తమకు దక్కవలసిన బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో పూర్తి స్థాయి లో అందక తీవ్ర ఇబ్బందులు పడుతు న్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి రావలసిన బకాయి లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సిపిఐ నాయకులు స్థానిక ప్రజా సమస్యలపై క్షేత్రస్థా యిలో స్పందించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ఈనెల 30న హుజూర్




నగర్ లో సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నామని ఈ స మావేశంలో రాష్ట్ర, పార్టీ జాతీ య మహాసభలో పార్టీ నిర్ణయా లను తెలియజేస్తామన్నారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూ డెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తో పాటు సిపిఐ ప్రముఖ నాయకులు పాల్గొంటారని తెలి పారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లా వుల రాములు, కార్యవర్గ సభ్య లు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి సిపిఐ పట్టణ కార్యద ర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయ కులు జడ వెంకన్న,సోమగాని కృష్ణ, మామిడి వెంకయ్య, ఇంది రాల వెంకటేశ్వర్లు, చెన్నగాని సై దులు, చక్రాల స్టాలిన్, సుందరి పద్మ, మామిడి నరసయ్య, జక్కు ల రమేష్ తదితరులు పాల్గొన్నా రు.




# అభిషేకం చేస్తున్న దృశ్యంఘనంగా సామూహిక సహస్ర నామ కుంకుమార్చనలు

**మేళ్ళచెర్వు అక్టోబర్ 24 ప్రభాత వార్త**



స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు హారుతులు అన్న ప్రసాద వితరణ పలు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ షిరిడి సాయిబాబ ఆలయములో శ్రీ నగర్కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్లో వేంచేసియున్న శ్రీ కోదండరామాలయములో శుక్రవారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా కార్తీక అభిషేకములు దీపారాధనలు, ఆకాశ దీప పూజలు, అనేక అర్చనలు, ఆరాధనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, చాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధకృష్ణ మూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తులు వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసు దేవ చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజీ వెంకటనారాయణ, వామాదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సన్మానిస్తున్న దృశ్యంజాతీయస్థాయి కబడ్డీ పోటీలకు భగవాన్ ఎంపిక

**మేళ్ళచెర్వు అక్టోబర్ 24 ప్రభాత వార్త**



స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలకు చెందిన కుర్ర భగవాన్ ఇటీవల సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్14 విభాగంలో కబడ్డీ క్రీడా పోటీలలో తన ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో భగవాన్ను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడ పోటిలలో భగవాన్ విజయం సాధించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుకర్, వైస్ ప్రిన్సిపాల్ మధు, పొనగండ్ల నారపరెడ్డి, కొండా ఉపేందర్రావు, గంధం రంగారావు, దొంగరి నాగేశ్వరరావు, లక్షీ ్మరాజ్యం, కిషన్, కోటేశ్వరరావుతో పాటు ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గోన్నారు.

# ప్రత్యేక అలంకరణలో విజయదుర్గ

**నేరేడుచర్ల అక్టోబర్ 24 ప్రభాతవార్త**



నేరేడుచర్ల లోని శ్రీ విజయదుర్గ ఆలయంలో అమ్మవారిని శుక్రవారం ప్రత్యేక అలంకరణ చేశారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు, అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు, ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని పరిసర ప్రాంత ప్రజలు దర్శించుకున్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు

# శిథిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్

### ఎప్పటికైనా ప్రమాదమే.





**గోవిందరావుపేట ప్రభాతవార్త** శుక్రవారం పసర నాగారం గ్రామపంచాయతీ ఆనాటి సర్పంచ్ వాసం సమ్మయ్య ఆధ్వర్యంలో1991వ సంవత్సరం లో త్రాగునీరు ట్యాంక్ పనులు ప్రారంభించారు. ప్రారంభించిన నాటినుండి 1994 మార్చి నెలలో ట్యాంకు పనులు పూర్తి చేశారు. గ్రామంలో మొట్టమొదటిగా గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న, ఒక లక్ష 50 వేల లీటర్ల సామర్థ్యం తో, కలిగిన ట్యాంక్ సుమారుగా (900) వందల కుటుంబాలకు ఈ ట్యాంకు ద్వారా త్రాగునీరు అందిస్తున్నారు. అయితే ఈ ట్యాంక్ పిల్లర్లు శిథిల వ్యవస్థలో ఉండడంతో, ప్రమాదకరంగా తయారైంది. ఈ ట్యాంక్ కాలపరిమితి అయి పోవడంతో, గత రెండు సంవత్సరాల గా గ్రామపంచాయతీ సెక్రటరీ, ఈ ట్యాంక్ పరిస్థితిని పర్యవేక్షి ంచి, పిల్లర్లను చూసి, ఏ సమయమైనా, ట్యాంక్ కూలే పరిస్థితి కనబడుతుందని, ప్రమాదం జరిగే సందర్భం ఉందని, త్రాగు నీరును పూర్తిస్థాయిలో నింప





కుండా, సిబ్బంది సహాయంతో సగం ట్యాంక్ పట్టేలాగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రజలకు త్రాగునీరు సమస్య ఇబ్బంది కలగకుండా ఈ విధంగా ప్రతి ఇంటికి త్రాగునీరు పంపిణీ చేయడం జరుగుతుందని పంచాయతీ సెక్రటరీ శరత్ బాబు తెలిపారు.

కంచర్ల కృష్ణ ప్రసాద్ పసర నాగారం గ్రామ నివాసి

గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న ట్యాంక్ గత 30 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది. పిల్లర్లు పూర్తిస్థాయిలో శిథిల అవస్థలోకి చేరినాయి. ఈ ట్యాంక్ ఇప్పటికైనా కూలే స్థితిలో ఉందని, ప్రమాదకరంగా తయారైందని, ఈ ట్యాంక్ ప్రమాదమేనని, ఈ ట్యాంక్ మొత్తం తీసివేయాలన్నారు. ఈ స్థానంలో ప్రభుత్వం వెంటనే కొత్త త్రాగు నీరు ట్యాంక్ మంజూరు చేయాలని, ప్రజలకు త్రాగునీరు సమస్య ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# పోలీస్ అమరవీరుల దినోత్సవం

## వ్యాసరచన పోటీలు

### గోవిందరావుపేట ప్రభాతవార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా, ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్, ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ రవీందర్, పసర సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యార్థులకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించు కుంటూనే, నేటి సమాజానికి పెను సవాలుగా మారిన మత్తు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) ముప్పుపై విద్యార్థులలో అవగాహన పెంచడం ఈకార్యక్రమంముఖ్యోద్దేశం.వ్యాసరచన పోటీ అంశం: డ్రగ్స్ ముప్పు – దాని నివారణలో పోలీసుల పాత్ర గురించి పోటీలో పాల్గొన్న విద్యార్థులు డ్రగ్స్ వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను విశ్లేషించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు పడుతున్న శ్రమను, గట్టి చర్యలను తమ వ్యాసాలలో వివరించారు. ఈ పోటీ, యువతలో డ్రగ్స్ సమస్య పట్ల తీవ్రమైన సామాజిక స్పృహను పెంచింది.ముఖ్య అతిథుల సందేశాలు అవగాహన సదస్సులో భాగంగా, పోలీసు అధికారులు విద్యార్థులను ఉద్దేశించి చేసిన ప్రధాన సూచనలు మరియు సందేశాలు చేయటం జరిగింది.డ్రగ్స్ వలన హాని,శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది.ఇది బంగారు భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుంది. ఒక్కసారి ఈ మాయలో పడితే బయటపడడం చాలా కష్టం అని పోలీసు అధికారులు చెప్పడం జరిగింది.డ్రగ్స్ కేవలం వ్యక్తికే కాదు, వారి కుటుంబాలకు మరియు సమాజంలో నేరాలుపెరుగుదలకుకారణమవుతుందాని ఇందులో విద్యార్థుల పాత్ర కీలకండ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటులో నేటి



విద్యార్థులదే కీలక పాత్ర.ప్రతి విద్యార్థి తమ విద్యార్థి దశ నుంచే మత్తు మాదక ద్రవ్యాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి.మిత్రులు లేదా ఇతరుల ప్రభావంతో వాటికి బానిసలు కాకుండా, ధైర్యంగా ఖనోఖి చెప్పడం నేర్చుకోవాలనీ పోలీసుల సహకారండ్రగ్స్ సరఫరాను అరికట్టడంలో, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారాని,డ్రగ్స్ గురించిన సమాచారం తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తద్వారా సమాజానికి తమ వంతు సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు.మత్తుకు దూరంగా ఉంటేనే, మన దేశ భవిష్యత్తు సురక్షి తంగా ఉంటుంది" అని అధికారులు పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులలో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమం పసర పోలీస్ స్టేషన్ యొక్క సామాజిక బాధ్యతను, ప్రజల్లో ముఖ్యంగా యువతలో అవగాహన పెంచాలనే సంకల్పాన్ని చాటి చెప్పింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి.

### ములుగుజిల్లా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న



**ములుగు ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోరబండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునిత గోపీనాథ్ ని గెలిపించాలని, ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న అన్నారు. ప్రచారంలో భాగంగా జంపన్న మాట్లాడుతు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమైనాయి అన్ని జూబ్లీహిల్స్ ప్రజలతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఓటు వేయమని ఎలా అడుగుతుంది, ఓటు వేయండి అన్ని వచ్చిన వాళ్ళను నిలదియండి అన్ని అన్నారు. భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాగంటి సునీతమ్మ ని ఏదేవా చేసి మాట్లాడడమేన మీ పాలన అన్ని అన్నారు.మాగంటి సునీత గోపినాథ్ ని అత్యధిక మెజారిటీతో గెల్పించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన 22 నెలలు కావస్తున్న ఇప్పటివరకు పింఛన్లు ఎందుకు పెంచలేదో, మహిళల తులం బంగారం ఎందుకు ఇవ్వడం లేదు,విద్యార్థినులకు స్కూటీలు ఎందుకు ఇవ్వడం లేదు, అన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీల గురుంచి వివరిస్తు ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను నిలదియండి అన్ని, ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. అలాగే బుల్డోజర్ల పాలన కావాలా"భవననిర్మాణ పాలన కావాలా "కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకా పాలన నుండి ప్రజలకు విముక్తి కావాలంటే బిఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత కిఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ బోరబండ నియోజకవర్గ ప్రజలను కోరిన భూక్య జంపన్న కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి , బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్, మలిదశ ఉద్యమకారుడు అజ్మీర సురేష్ , మాజీ ఎంపీటీసీ లకావత్ చందులాల్ , మాజీ ఎంపిటిసి రామ్ చందర్ , మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ ,బాధవత్ రాజ్ కుమార్ , గుండారపు రాజు, బి ఆర్ ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులు డిజిటల్ ప్లాట్ పామ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### పివో చిత్రా మిశ్రా ఐఏఎస్

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 24:** తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ వారు ఏర్పాటు చేసిన డిజిటల్ ప్లాట్ ఫామ్ డీట్ .తెలంగాణ. గౌట్ ఇన్ వెబ్సైటును గిరిజన నిరుద్యోగ యువతీ యువ కులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఐఎఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వెబ్సైట్ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే పరిశ్రమలకు ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు పైన తెలిపిన వెబ్సైట్లో తమ పేర్లు నమోదు చేసుకున్నట్లయితే వారి యొక్క విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. యువతీ యువకులు తమ విద్యార్హత పత్రాలు జిరాక్స్ లో తీసుకొని ఐటీడీఏ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోగలరని పూర్తి వివరాలకు ఐటిడిఏ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్

### ప్రభాతవార్త ఏ టు నాగారం అక్టోబర్ 24:



పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో పోలీసులు విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వ హించారు. ఏటూరు నాగారం లోని జూనియర్ కాలేజీ డిగ్రీ కళాశాల మరియు కస్తూర్బా కాలేజీ చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్య క్రమంలో భాగంగా రిసెప్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, లాకప్, కంప్యూటర్ రూమ్, స్టేషన్ రైటర్ రూమ్, డయల్ 100, జిబీసీ సెట్స్ పనితీరు మరియు కమాండ్ కంట్రోల్ రూమ్స్ గురించి వివరించారు. అదేవిధంగా పోలీసుల విధులు, అధికారాలు మరియు పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థుల సందేహాలకు వివరణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఎస్సైలు ఎన్ రాజ్ కుమార్ మరియు బి నరేష్, కానిస్టేబుల్స్ హరీష్, మహిళ కానిస్టేబుల్స్ కృష్ణవేణి మరియు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమరులను స్మరిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

### పోలీస్ అమరుల త్యాగాలు చిరస్మరణీయం సీఐ శ్రీనివాస్



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 24:** పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని ఏటూర్ నాగారం సిఐ శ్రీనివాస్ అన్నారు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీసులు వై జంక్షన్ నుండి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరులను స్మరిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటామని, ప్రజా సేవలోఅసురులు బాసిన అమరులను స్మరిస్తూ, వారి త్యాగాలు వెలకట్టలేని అని సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్ ,నరేష్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది మహిళా కానిస్టేబుల్ లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**మాజీ ఎమ్మెల్యే పై ఇష్టం వచ్చినట్లు ఊరుకునేది లేదు.**

*తిరుమలగిరి అక్టోబర్ 25 ప్రభాతవా*



తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బి ఆర్ ఎస్ అనుబంధ ఎస్సీ సెల్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి బాబు అన్నారు, శుక్ర వారం ఆయన మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు పదజాలంతో దూషించడం సరికాదని తమ ఊర్లలో వార్డు మెంబర్ కూడా గెలవలేనివాడు కూడా ఇష్టం వచ్చినట్టుమాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని మండిపడ్డారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేటీఆర్ , హరీష్ రావులపై బూతు పదజాలంతో ఇష్టానుసారం మాట్లాడేదాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ మీడియా సమావేశం ద్వారా ఆయన పద్ధతిలోనే ఖండించారని గతంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పిటిసి గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసింది నిజం కాదా. వంకాయ గుర్తు వచ్చింది నిజం కాదా. 100 ఓట్లు వచ్చింది నిజామా కాదా అని ప్రశ్నించారు. గాదరి కిషోర్ ను విమర్శిస్తే కాంగ్రెస్ అధిష్టానం పదవులు ఇస్తుందని, సోషల్ మీడియా ద్వారా గుర్తింపు పొందుతారని భ్రమలో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులకు పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అన్నిటికి సిద్ధంగానే ఉన్నారని దాడులకు ప్రతి దాడులు చర్యలకు ప్రతి చర్యలు కచ్చితంగా ఉంటాయని తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా గాదరి కిషోర్ పై బూతు పదజాలంతో దుర్భాషలడిన వ్యక్తులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

*.నూతనకల్.. అక్టోబర్ 24 ప్రభాతవార్త..*



.సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం చిల్పకుంట్ల గ్రామంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సభకు హాజరై మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఎక్కడైనా అమ్ముకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు.క్వింటా పత్తికి రూ.10,075/ధర నిర్ణయించి రూ. 475/బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం రైతు సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సామ సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల పరమేష్ తో పాటు 11 మంది సభ్యుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కూసు సైదులు,బొజ్జ శీను,గజ్జల శ్రీనివాస్ రెడ్డి,సాయి రెడ్డి, అనంతుల రాఘవులు,బత్తుల తిరుమలేష్,తోట్ల అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో రైతులు ఆగమాగం

*తుంగతుర్తి . అక్టోబర్ 24. ప్రభాతవార్త..*



శుక్రవారం కురిసిన వర్షానికి ఆరుగాలం కష్టించి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి తీరా చేతికి వచ్చినంక తడవడంతో రైతుల బాధ వర్ణనాతీతం . వర్షం తోపాటు గాలి రావడంతో వరి పంట చాలా ప్రాంతాలలో నేలకు ఒరిగింది దీంతో వరి కోయడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. పెట్టిన పెట్టుబడి కూడా రాదేమో అని ఆందోళనకు గురవుతున్నారు. వాతావరణం లో వస్తున్న మార్పులు ఒకసారి ఎండ కొట్టడం మరోసారి వర్షం పడడం దీంతో రైతుల బాధ వర్ణాతీతం. మండలంలో కురుస్తున్న వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది దీంతో ధాన్యపు రాశుల అడుగుభాగాలలో ఉన్న ధాన్యం మొలకెత్తుతుంది. తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని వెంటనే కాంటాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల రైతులు కోరుతున్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

*తిరుమలగిరి అక్టోబర్ 24 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ తాసిల్దార్ హరిప్రసాద్ తో కలిసి శుక్రవారం నాడు ప్రారంభించారు ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన ఏ గ్రేడ్ 23 80 బి గ్రేడు 23 60 మద్దతు ధర పొందాలన్నారు సంఘాలకు అదనంగా 500 బోనస్సు ప్రభుత్వము అందిస్తుందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు ప్రభుత్వ నిర్ణయించిన వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎండి మున్వర్ ఆలీ ఏడిఎంసి రేణుక తిరుమలగిరి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ తిరుమలగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు ధారావత్ జిమ్మిలాల్.. తిరుమలగిరి మున్సిపాలిటీ 14వ వార్డు ఇంచార్జ్ పత్తేపురం సుధాకర్ కందుకూరి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు.. రైతులు గూడ నరసయ్య కారు పోతుల యాకస్వామి అబ్రహం వంగాల నరేష్ కందుకూరి సుమన్ మరియు తిరుమలగిరి మున్సిపాలిటీ ఆర్పీలు సంఘ బంధం అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.**

*సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:*

సీసీఐ కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలోని కాటన్ మిల్లులో (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు.సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు.సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది ఖాసీం, మధు(రాజు), క్రిష్ణా తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## మెగా నిరుద్యోగ జాబ్ మేళా రెండు రోజులు నిర్వహించుటకు నిర్ణయం

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్24(ప్రభాత వార్త)*

నేడు హుజుర్ నగర్ లో నిర్వహించే నిరుద్యోగ మెగా జాబ్ మేళను రెండు రోజులు జరుపుటకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్ణయించారని అధికారులు చెప్పారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా అధికారులకు సమావేశం నిర్వహించి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు చెప్పారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని కోరారు.

## సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజా సేవ జక్కల ఎల్లయ్య యాదవ్

*మిర్యాలగూడ. అక్టోబర్ 24 ప్రభాతవార్త.*



సమాజహితం కోరి ప్రజాసేవే లక్ష ్యంగా తనకు జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేందుకు గ్రామంలో పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ఆయన నైజం. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త జక్కల ఎల్లయ్య యాదవ్ గ్రామంలో ఎలాంటి ఆధ్యాత్మిక, సేవ, అభివృద్ధి కార్యక్రమాలను తమ వంతు సేవలందించి అందరి ఆదరాభిమానాలు పొందాడు. అందులో భాగంగానే గ్రామంలో శుక్రవారం మృతి చెందిన తలకొప్పుల దేవాదానం అంతిమ సంస్కారాలకులకు హాజరైన మృతుని బంధుమిత్రులకు తమ సొంత ఖర్చులతో కుమారు 200 మందికి ఉచితంగా భోజనాలను ఏర్పాటు చేశారు. గతంలో కూడా గ్రామీణ కోలాట బృందాలకు ఆర్థిక సాయం అందజేయడం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంబంధించి సహకారం అందించడం తదితర సేవా కార్యక్రమాలు ప్రజల్లో సేవలందిస్తూ చిరస్థాయిగా నిలిచాడు. ఆయనను గ్రామస్తులు పలువురు అభినందించారు. ఆయన సేవ నిరతికి ఆదర్శంగా నిలిచారు

## హలో శ్రీనివాస్..... ఛలో కరీంనగర్

*మిర్యాలగూడ. అక్టోబర్ 24 ప్రభాతవార్త*



శ్రీనివాస్ అనే పేరు కలిగిన వ్యక్తుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 26న కరీంనగర్ లో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఊట్కూరి తెలిపారు. శుక్రవారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ హోటల్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్, సీనియర్ ప్రాతికేయులు రంగా శ్రీనివాస్ లతో కలిసి ఆయన మాట్లాడారు. శ్రీనివాస్ అనే పేరు యొక్క ప్రాధాన్యత సంతరించేలా ఈ 26కరీంనగర్ పట్టణంలోని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మల్కాపూర్ రోడ్డులో ఉన్న పివిఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్ లో జరిగే సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీనివాస్ పేరు గల వ్యక్తులు పాల్గొని ప్రపంచ రికార్డును సృష్టించాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస నామ మహిమను ప్రపంచానికి చాటి చెప్పే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# నందనంలో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన కలెక్టర్

ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

*భువనగిరి రూరల్ అక్టోబర్ 24 ప్రభాతవార్త:*

గౌస్ నగర్ లో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన కలెక్టర్ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వివిధ దశలో పూర్తయిన వెంటనే తమ ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, ఎన్ని ఇండ్లు పూర్తయ్యే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసిన లబ్ధిదారుడు లలిత నాగార్జున గౌడ్ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు 3 దశల్లో 4 లక్షలు



రూపాయలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేసుకొని త్వరగా గృహ ప్రవేశం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎన్ఓసి చెక్ అందజేత

*పెద్దవూర అక్టోబర్ 24 ప్రభాతవార్త*



హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు బసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తుడుం సునీత కుటుంబానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ఎల్ఓసీ చెక్ ను అందజేశారు. ,బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తుడం సునీత నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకులు ఎమ్మెల్సీ దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎల్ఓసీనీ మంజూరు చేయించిన ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట తాజా మాజీ ఉప సర్పంచ్ తుడుం అంజయ్య, రవి, ఉన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీర్వాదం అందరిపై ఉండాలి

మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి.





*నాగార్జునసాగర్ప్రభాత వార్త అక్టోబర్24*

నందికొండ మున్సిపాలిటీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం నాడు ఆంజనేయ స్వాములకు ,అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అయ్యప్ప స్వామి కు పూజలు నిర్వహించి ,ఆశీర్వాదం తీసుకొని చిన్ని గురు స్వామి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి , రాజగోపాల్ రెడ్డి ,మాయకోటి శంకర్, అంజి రెడ్డి ,జనార్ధన్ , యోహాన్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త:*



ఈనెల 25, 26 న హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ శుక్రవారం టెన్త్ నుండి ఎంబీఏ వరకు చదివి,1840సం.రాల మధ్య వయస్సు కలిగిన ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే తమ వెంట ఐదు సెట్లు రెస్యూమ్ లు తీసుకెళ్లాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో పాల్గొంటే నిరుద్యోగులు ఉద్యోగం పొందే అవకాశం ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక చొరవ చూపుతున్నారన్నారు . అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక రంగాలలో జిల్లాను హుజూర్నగర్ కోదాడ ను అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు చైర్ పర్సన్ తిరుపతమ్మ తెలిపారు.

## జాబ్ మేళా విజయవంతానికి ప్రచారం

*నడిగూడెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ డి ఈ ఈ టి సింగరేణి సారథ్యంలో హుజూర్నగర్ పట్టణంలో ఫెర్లీ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈనెల 25, 26 న నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. నీ మేరకు శుక్రవారం మండలంలో ప్రచారం నిర్వహించారు. యువతకు ఉపాధి కల్పించడంలో ఉత్తంకుమార్ రెడ్డి అశేష కృషి చేస్తున్నారని అన్నారు. యువత ఐదు సెట్ల రెస్యూమ్ తన వెంట తెచ్చుకోవాలని, ప్రతి నిరుద్యోగి క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు, 18 నుండి 40 సంవత్సరాల వయసు వారు 10వ తరగతి ,ఇంటర్ ,డిగ్రీ ఐటిఐ ,ఇంజనీరింగ్, ఫార్మసీ డిప్లమా విభాగాలు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ముఖ్యంగా కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

*నడిగూడెం, అక్టోబర్ 24, ప్రభాతవార్త*



:నవంబర్ 8, 9 తేదీలలో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా జయహో మూడవ జాతీయ సమ్మేళనం సమైక్యత ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం నడిగూడెంలో కరపత్రాలను ఆవిష్కరించారు. హిందూ ముస్లిం దేశ సమైక్యతను కోరుకునే ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జై భారత్ నాయకులు నోసిన కోటయ్య, చల్లా సతీష్, షేక్ కాసిం, అన్నేసాహెబ్, శ్రీరాముల శ్రీను తదితరులు పాల్గొన్నారు. .




## బస్సు ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ మృతి

.వస్తాకొండూరులో విషాదఛాయలు

*గుండాల, అక్టోబర్ 24 ప్రభాత వార్త:*



యాదాద్రి భువనగిరి గుండాల మండలం వస్తకొండూర్ గ్రామంలో విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు సమీపంలో ఈ తెల్లవారుజామున జరిగిన భయ ంకరమైన బస్సు ప్రమాదంలో గ్రామానికి చెందిన యువతి మహేశ్వరం అనూష రెడ్డి (24)దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బెంగళూరులో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్న అనూష రెడ్డి దీపావళి పండుగకు స్వగ్రామం వస్తకొండూర్కి వచ్చింది. సెలవులు ముగియడంతో గురువారం రాత్రి ఖైరతాబాద్ వద్ద నుండి కావేరి ట్రావెల్స్ బస్సులో బెంగళూరు బయలుదేరింది. అయితే తెల్లవారుజామున కర్నూలు సమీపంలో బస్సు ప్రమాదానికి గురవడంతో అనూష అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. అనూష తండ్రి శ్రీనివాస్ రెడ్డి రైతు. ఇద్దరు కుమార్తెలలో అనూష చిన్నది. కూతురి అకాల మరణం వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దుఃఖంలో సాగరంలో మునిగిపోయారు. వస్తకొండూర్ గ్రామం అంతా విషాదఛాయలు అలముకున్నాయి.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్య

*చౌటుప్పల్, అక్టోబర్ 24 ప్రభాత వార్త:*



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న గురువారం రాత్రి చోటుచేసుకుంది. మృతుని కుమారుడు అప్పయ్య ఫిర్యాదు మేరకు ఎస్ ఐ అజయ్ భార్గవ్ తెలిలిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో ని హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న లారీ డ్రైవర్ పెడకాటి వెంకటయ్య(60) పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మృతుడు లారీ పని మీద పని ఉందని చెప్పి బుధవారం రాత్రి ఇంటిలో నుంచి బయలుదేరి వ్యవసాయ మార్కెట్ యార్డుకు వెళ్లారు. శుక్రవారం ఉదయం మార్కెట్ యార్డుకు వెళ్లిన హనుమాన్ నగర్ కాలానికి చెందిన యోగి మార్కెట్ యార్డులో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందారని ఫోన్ లో తెలుపగా సంఘటన స్థలికి వెళ్లి చూడగా మృతి చెందాడని తెలిపారు. చిన్న చిన్న విషయాలకు చిరాకు పడి అప్పుడప్పుడు ఇంట్లో నుండి కోపగించుకొని బయటికి వెళ్లిపోయేవాడన్నారు. ఆర్థికపరమైన సమస్యలతో ఆందోళన చెంది తీవ్రమణస్థాపంతో ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కళ్యాణ మహోత్సవం కరపత్ర ఆవిష్కరణ

*మునగాల ,అక్టోబర్ 24, ప్రభాతవార్త*



: మండల పరిధిలోని నరసింహపురం లో గ్రామంలో స్వయంభు శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణ మహోత్సవం కార్తీక పౌర్ణమి సందర్భముగా కర పత్రిక ఆవిష్కరణ చేశారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామయ్య మాట్లాడుతూ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు పుల్లూరి వెంకటనారాయణ , గుండు లక్షి ్మ నారాయణ, బొమ్మ పెద్ద వెంకన్న, దేవాలయ కమిటీ చైర్మన్ గుండు మధుసూదన్ రావు ధర్మకర్తలు కుక్కడపు రామకోటయ్య , బాణాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు వరం మెగా జాబ్ మేళా

గరిడేపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత లక్ష్యంతో తలపెట్టిన మెగా జాబ్ మేళా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు వరంలా నిలిచిందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు వెంకటేశ్వర్లు (విటి) తెలిపారు. శుక్రవారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గాన్ని దేశంలో, రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే హుజూర్నగర్ పట్టణంలో శనివారం, ఆదివారం రెండు రోజులపాటు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగులకు చక్కని అవకాశమని, టెన్త్ పాస్ ఇంటర్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, పీజీ, ఫార్మసీ పూర్తిచేసిన వారికి ఉపాధి కలిగించేందుకు జాబ్ మేళాను ఏర్పాటు చేశారని తెలిపారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లకుండానే హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించడం విశేషం అన్నారు. హుజూర్నగర్ పట్టణంలోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం ఉదయం 8 గంటల నుంచి ఆదివారం వరకు రెండు రోజులపాటు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## సాగర్ సిమెంట్స్ లో మెగారక్తదాన శిబిరం

మఠంపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త.



మండల పరిధిలోని సాగర్ సిమెంట్ పరిశ్రమంలో శుక్రవారం పరిశ్రమ వ్యవస్థాపకుడు సమ్మిడి వీరారెడ్డి స్మారకార్థం ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రమణమూర్తి మాట్లాడుతూ పరిశ్రమఉద్యోగులు,కార్మికులు కలిసి 64 యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సంస్థకు అందజేసినట్లు తెలిపారు.సేకరించిన రక్తాన్ని ఆపదలో ఉన్నవారికి ఉపయోగించేందుకు ఎంతో ఉపయో గపడు తుందన్నారు.రక్తదానం చేసిన వారిని ఈ సందర్భంగాఅభినందించారు.ఈ కార్యక్రమంలో పరిశ్రమ డాక్టర్లు, పరిశ్రమ అధికారులు పాల్గొన్నారు.

## ఎరగాని నాగన్న గౌడ్ కు పరామర్శ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



హైదరాబాద్ నాగోల్ లో ఇటీవల గాయపడి కోలుకుంటున్న ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎరగాని నాగన్న గౌడ్ ను హైదరాబాదులో శుక్రవారం పట్ట ణానికి చెందిన స్థానిక ఐ ఎన్ టి సి కాంగ్రెస్ నాయకులు కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గాయా ల నుంచి త్వరగా కోలుకొని తిరిగి క్రియాశీల రాజకీయాల్లో పాల్గొనాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా ఎరగని నాగన్న గౌడ్ మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించే జాబ్ మేళా విజయ వంతనికి కృషి చేయాలని కోరా రు. కార్యక్రమంలో పాల్గొని నిరు ద్యోగ యువతకు ఉపాధి కల్పిం చేలా చేదోడు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యూ సి బ్లాక్ అధ్యక్షులు చిట్యా ల అమర్ నాథ్ రెడ్డి,మండల అ ధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, పట్టణ అధ్యక్షులు పాశం రామరా జు యాదవ్ పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా సక్సెస్ కోసం సమర్థవంతంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 24, ప్రభాత వార్త :



శనివారం, ఆదివారం రెండు రోజులపాటు హుజూర్నగర్ పట్టణంలో పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో నిర్వహించే మెగా జాబ్ మేళా సక్సెస్ చేయడానికి ప్రతి అధికారి సిబ్బంది సమర్థ వంతంగా పనిచేసే కృషియాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ లో 2 రోజులుజరిగే మెగా జాబ్ మేళా సందర్భంగా విధులు కేటాయిం చిన రెవిన్యూ గ్రామ పాలన పంచాయతీ అధికారులతో సమీక్ష నిర్వహించి ఆయన మా ట్లాడుతూ జాబ్ మేళాలో ప్రతి అధికా రికి అప్పగించిన విధులు సక్రమం గా నిర్వహించి నిరుద్యో గ యువ తీ యువకులకు ఎలాం టి ఇబ్బం ది కలగకుండా చూడా లన్నారు. ప్రభుత్వ నోడల్ అధికా రులు తమకు కేటాయించిన రిజిస్ట్రే షన్, ఇంటర్వ్యూ స్టాల్స్ వద్ద అభ్యర్థులకు సంబంధించిన అప్లికేషన్స్ అందజేయాలని, ఇంటర్వ్యూ కు హాజరైన అభ్యర్థి పేరు, సెల్ నెంబర్ నమోదు చేసు కోవాలని, వారికున్న అర్హతను బట్టి ఆయా కంపెనీల స్టాల్స్ వద్దకు పంపించాలని, కంపెనీ ప్రతినిధులు అర్హతను బట్టి యువతకు జాబ్ లు ఇస్తారని,ఆలా జాబ్ పొందిన యువత పేర్లు నమోదు చేసుకో వాలన్నారు. జాబ్ మేళాలో పాల్గొ నే ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యో గావకాశాలు కల్పించడమే ఈ జాబ్ మేళా ముఖ్య ఉద్దేశమని, ప్రతి ఒక్కరూ కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వ హించి జాబ్ మేళాను విజయ వంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీని వాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ పాల్గొన్నారు. తహసిల్దార్లు ఎంపీ డీవోలు, మున్సిపల్ సిబ్బంది, పంచాయతీ, గ్రామ పరిపాలన సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. అక్టోబర్ 24 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నాగులచవితి

ఖమ్మంకల్చరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ జరుపుకుంటారు. కొందరు శ్రావణ శుద్ధ చతుర్థినాడు జరుపుకుంటారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది. కనుక దానిని దైవస్వరూపంగా భావించి మన పూర్వీకులు చెట్టును. పుట్టను, రాయిని, రప్పను, కొండ ను, కోనను, నదిని, పర్వతాన్ని ఇలాసమస్త ప్రాణికోటిని దైవ స్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూ వస్తున్నారు. ఇదే మన భారతీయ సంస్కృతిలోని విశిష్టత. నిశితంగా పరిశీలిస్తే అందులో భాగంగానే నాగుపాము ను కూడా నాగరాజుగా. నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనం చేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా రైతుకు పంట నష్టం కలగకుండా చేస్తాయట. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి. మన పురాణాలలో నాగులచవితి గురించి ఎన్నో గాథలు ఉన్నాయి. దేశమంతట పలు దేవాలయాల్లో మెలికలతో ఉన్న నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. ఈ నాగులచవితి నాడు నాగేంద్రుని శిభావముతో అర్చిస్తే సర్వరోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని భారతీయుల నమ్మకం. ఈ మానవ శరీరమనే పుట్టుక తొమ్మిది రంధ్రాలు ఉంటాయి. వాటినే నవరంధ్రాలు అంటూ ఉంటారు.మానవ శరీరంలో నాడులతో నిండివున్న వెన్నెముకను వెన్నుబాము అని అంటారు. అందు కుండలినీ శక్తి మూలాధారచక్రంలో పాము ఆకారం వలెనే ఉంటుందని యోగాశాస్త్రం చెబుతుంది. ఇది మానవ శరీరంలో నిదురిస్తున్నట్లు నటిస్తూ కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలనే విషాల్ని గ్రక్కుతూ, మానవునిలో సత్వగుణ సంపత్తిని హరించి వేస్తూ ఉంటుందని అందుకు నాగులచవితి రోజున ప్రత్యక్షంగా విషసర్ప పుట్టలను ఆరాధించి పుట్టలో పాలు పోస్తే మానవునిలో ఉన్న విషసర్పం కూడా శ్వేతత్వం పొంది, అందరి హృదయాలలో నివసించే శ్రీమహావిష్ణువు నకు తెల్లని అది శేషువుగా మారి శేషపాన్పుగా మారాలని కోరికతో చేసేదే. తేగలు మున్నగునవి నివేదన చేస్తారు. ఆ సందర్భంగా పుట్ట వద్ద దీపావళి నాడు మిగిలిన మతాబులు, కాకరపువ్వోత్తులు, టపాసులు మొదలైనవి చిన్నపిల్లలు ఎంతో సంతోషంగా కూడా కాలుస్తారు. మన భారతీయులు చాలా ఇళ్ళల్లో ఇలవేల్పు సుబ్రహ్మణ్యేశ్వరుడే ఆరాధ్య దైవంగా వ జిస్తారు. కాబట్టి వారి పేరును చాల మంది నాగరాజు, ఫణి, సుబ్రహ్మణ్యం, సుబ్బారావు వగైరా పేర్లు పెట్టుకుంటున్నారు

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి:

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్స వాల (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ లా !!అర్డర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి..విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధానంగా సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరిని తరలివచ్చి150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు., డాక్టర్ వేణుమాధవ్ సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు.

ఖమ్మం, అక్టోబర్ 24, ప్రభాత వార్త

:ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కోఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్ల కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు.. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

డీఎస్పీ నరసింహ చారి.

**సూర్యాపేట, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా పోలీస్ ఓపెన్ హౌస్,డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి .డీఎస్పీ నరసింహ చారి.పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థులకు పోలీసు విధులు, విధానాలు వివరించారు. ఆయుధ ప్రదర్శన చేసి సమాజంలో శాంతి భద్రత రక్షణలో ఆయుధాల వినియోగం గురించి వివరించారు. కేసుల దర్యాప్తులో క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విధులు, బాంబ్ స్క్వాడ్ విధులు వివరించారు. మహిళల రక్షణలో షీ టీమ్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏఆర్ డిఎస్పి నరసింహ చారి మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ప్రదర్శన చేయడం జరిగినది అన్నారు, విద్యార్థులు చెడు అలవాట్లకు



దూరంగా ఉంది ఉన్నత చదువులు చదవాలని మంచి స్థాయిలో ఉండాలని కోరారు, సమాజంలో ప్రస్తుతం గంజాయి పెద్ద సమస్యగా మారిందని గంజాయి నిర్మూలనలో విద్యార్థులు యువత అవగాహన కలిగి ఉండాలని ఇలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని. ఈ కార్యక్రమంలో నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్టేషన్ ఎస్సైలు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తాం

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 24 ప్రభాతవార్త:**



చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు అమ్ముకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు . శుక్రవారం భువనగిరి మండలం నందనం గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి సిబ్బందిని, రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు.ఇప్పటి వరకు ఎన్ని కుప్పలు వచ్చాయో, ధాన్యంలో తడిగా ఉన్న గింజలున్నాయో తెలుసుకున్నారు. రైతులతో



మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం తరఫున టార్పాలిన్ కవర్లు అందజేయడం జరిగినందున, ధాన్యాన్ని వాటిపై ఆరబెట్టాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్‌పై ఆరబెట్టితే ధాన్యం తడవదని అన్నారు.మరో రెండు మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని, రైతులు పంట కోతలు తొందరగా ప్రారంభించకూడదని సూచించారు. తేమ శాతం తగ్గిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వలు ఉండకుండా, ధాన్యం వచ్చిన వెంటనే తూకం వేసి లారీలలో లోడ్ చేసి పంపించాలని ఆదేశించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ధాన్యం సకాలంలో కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 24:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని మారేపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు 17!! తేమ కలిగిన ధాన్యాన్ని శుభ్రపరచుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే 2,380 రూపాయల మద్దతు ధర పొందవచ్చు అని సూచించారు. అదే సన్న రకం ధాన్యానికి అయితే 500 రూపాయలు బోనస్ కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల ఖాతాలో డబ్బులు కూడా వెంటనే జమవుతాయని రైతులు అందుకుగాను ట్యాబ్ ఆపరేటర్ కు కావలసిన పత్రాలను అందజేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి పిఏసిఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాక్స్ జిల్లా అధికారి పత్యానాయక్, నాయకులు కుందూరు రాజేందర్రెడ్డి, మాలే సత్యనారాయణరెడ్డి, మల్రెడ్డి భానుచందర్ రెడ్డి, తాసిల్దార్ రఘు, డైరెక్టర్లు వెంకటయ్య, నాగయ్య, సిబ్బంది శంకర్, మట్టయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**మోటకొండూర్ అక్టోబర్ 24 ప్రభాత వార్త**



:రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుం దని,రైతులు ఎవరు అధైర్యప డవద్దని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నా రు.ఆయన శుక్రవారం మోటకొం డూర్ మండలంలోని కాటాపల్లి, ముత్తిరెడ్డి గూడెంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు ఈ సందర్భంగా మాట్లాడారు. ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకొం టుందని అన్నారు. అనంతరం చాడలో కొత్తోజూ వనజ రవి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం యటా పొట్టేలు, పట్టు బట్టలు అందజేశారు.నూతన గృహ ప్రవేశం చేసినందుకు వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి పి ఎం బాలరాజు,తహసిల్దార్ నాగదివ్య,యం పి డి ఓ ఇందిర,ఎ పి ఎం ఆనంద్,ఆలేరు మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవరెడ్డి, మాజీ జడ్ పి టి సి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునా ధరాజు, నాయకులు సుబ్రహ్మ ణ్యం,జిల్లాల శేఖర్ రెడ్డి, గందమల్ల జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా

కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 24 ప్రభాతవార్త**



:నేటి నుంచి రెండు రోజులపాటు హుజూర్ నగర్‌లో మెగా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు తెలిపారు. అక్టోబర్ 25న సింగరేణి కోలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి న ఈ మెగా జాబ్ మేళా ను, అభ్యర్థుల అధిక స్పందనను దృష్టిలో ఉంచుకొని అక్టోబర్ 25 , 26 (శనివారం, ఆదివారం) రెండు రోజులపాటు కొనసాగిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 150 ప్రైవేట్ సంస్థలు పాల్గొంటున్నాయని, వీటిలో 2000 నుండి 5000 వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయని చెప్పారు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెద్ద సంఖ్యలో అభ్యర్థులు హాజరవుతారని అంచనా ఉన్నందున, ఎటువంటి ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు జిల్లా నిరుద్యోగులను అందరినీ ఈ జాబ్ మేళాలో పాల్గొనాలని, తమకు సరిపడే ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు.

## దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ.30 వేలు పరిహారం ఇవ్వాలి

మాజీ ఎమ్మెల్యే రంగా రెడ్డి

**మిర్యాలగూడ. అక్టోబర్ 24 ప్రభాతవార్త**



ఆకాల వర్షాలతో పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.30 వేల నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామ శివారులో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించడతో పాటు జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలను భరిస్తూ సాగు చేసిన వరి, పొట్టదశలో వర్షానికి దెబ్బతినడం దురదృష్టకరమన్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు ఆకాల వర్షం తీరని నష్టం కలిగించిందని, జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాలలో పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటనష్టం అంచనా వేయాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని రంగా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**బీయ్యాదగిరిగుట్ట, అక్టోబర్ 24 ప్రభాతవార్త**



శ్రమించి పండించిన వరిపంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిగుట్ట మండలం గౌరయిపల్లి, మాసాయిపేట, సైదాపూర్ ,మల్లాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీర్ల అయిలయ్య ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు.